
ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

The Bombay Andhra Mahasabha & Gymkhana

సంపుటి - 81 సంచిక - 02 అగస్ట్ - సెప్టెంబర్- 2015

తెలుగు భాషా, సాహితీ, సంస్కృతి, కళల, క్రీడల వార్తావిశేషాల..


# దర్పణం




వినాయక చవితి శుభాకాంక్షలు

# మహిళాశాఖ కార్యనిర్వాహక మండలి - 2015 - 16


M. Meghamala
President


G. Balamani
Secretary


Behra Lalita
Vice President


T. Karunasri
Joint Secretary


Padma Rajkumar
Committee Member


V. Syamala Rammohan
Committee Member


K. Ratnakumari
Committee Member


E. Vijayalaxmi
Committee Member


E. Priyamvada
Committee Member


T. Aparajitha
Committee Member


Anita Chetty
Co. Opted Member


T. Kamala Kumari
Special Invitee


K. Sujata Murthy
Special Invitee


Turga Jayasyamala
Hon. Adviser




# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా
## The Bombay Andhra Mahasabha & Gymkhana



10-C, Lakhamshi Napoo Road, Dadar (E), Mumbai - 400014, Tel.: 24144377 / 24144388, Fax : 24119832
E-mail: mahasabha@gmail.com Web: www.bamsg.org
80-G u/s I.T. No.: DIT(E)/MC/80G/277/2009-10



**దర్పణం** తెలుగు భాషా, సాహితీ, సంస్కృతీ, కళల, క్రీడల వార్తా విశేషాల పత్రిక — ఆగస్ట్-సెప్టెంబర్ - 2015



అధ్యక్షులు / సారథ్యం
**సంగం ఎక్‌నాథ్**

ప్రధాన కార్యదర్శి / సహకారం
**యాపురం వెంకటేశ్వర్**

ఉపాధ్యక్షులు / సంపాదకులు
**సంగెవేని రవీంద్ర**

సంపాదక వర్గం
**ద్యావరిశెట్టి గంగాధర్**
ఉపాధ్యక్షులు, పరిపాలనా విభాగం
**వేముల మనోహర్,**
ఉపాధ్యక్షులు, సాంస్కృతిక విభాగం
**యెలిగేటి రాజ్‌కుమార్**
సంయుక్త కార్యదర్శి, పరిపాలనా విభాగం
**ఏవీ నాగేశ్వరరావు**
సంయుక్త కార్యదర్శి, సాంస్కృతిక విభాగం
**పిట్ల బాలక్రిష్ణ**
సంయుక్త కార్యదర్శి, సాహిత్య, క్రీడా విభాగం
**బడుగు విశ్వనాథ్**
కోశాధికారి
**కటుకం గణేశ్**
ప్రజా సంబంధాల బాధ్యులు

సంపాదక సహకారం
**గాలి మురళీధర్**

ముఖ చిత్రం
**డా॥ గాయత్రీ దేవి**


**ఈ సంచికలో...**

మహాసభ కార్యక్రమ వివరాలు, కవితలు, కథలు, వింతలు విశేషాలు, వ్యాసాలు... వార్తలు, జోక్స్... కార్టూన్‌లు, ఇంకా ... మీకు నచ్చే, మీరు మెచ్చే, ఎన్నో ఫీచర్స్...

## చెప్పాలనుంది..

నమస్కారం...!

'చెప్పడానికేముంది..? ఎన్నైనా చెప్పొచ్చు.. చేసి చూపినపుడే అసలైన విజయం..' అన్నదెవరో కానీ, ఆంధ్రమహాసభకు చెందిన ధర్మకర్తల మండలి, మా కార్యవర్గం, మహిళాశాఖతో సహా మేమంతా ఆ సూత్రాన్ని అనుసరిస్తూ ఆంధ్రమహాసభ అభివృద్ధి కోసమే ప్రణాళికలు వేస్తున్నాం. రెండు నెలలుగా మేమంతా గత కార్యవర్గంలో రీడెవలప్‌మెంట్ కోసం చేపట్టిన ప్రణాళికలను పున:పరిశీలించి వెంటనే వాటిని అమలు పరిచే దిశగా ధర్మకర్తలు, కొందరు కార్యవర్గ సభ్యులు, మరికొందరు నిపుణులతో కూడిన 'ప్రాపర్టి సబ్ కమిటీని' ఏర్పాటు చేశాం. వెనువెంటనే సమావేశాలు నిర్వహించి లోటుపాట్లను చర్చించుకుంటున్నాం. అతి త్వరలోనే మహాసభ రీడెవలప్‌మెంట్ పనులు ప్రారంభం అవుతాయని మీకు తెలియ చేసుకుంటున్నాం.



మరోవైపు సందర్భానుసారంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి మీకు తెలిసిందే..! సాహిత్య కార్యక్రమాలతోపాటు ఇటీవలే తెలుగు భాషాదినోత్సవాలను, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించు కున్నాం. ఆయా కార్యక్రమాల పట్ల మీరు చూపిస్తున్న ఆదరణకు ధన్యవాదములు తెలుపుతూ, భవిష్యత్తులో నిర్వహించబోయే కార్యక్రమాలకు ఇంకా భారీ సంఖ్యలో జనం హాజరు కావాలని కోరుకుంటున్నాం.

ఈ మధ్యనే మనం మహిళాశాఖ ఎన్నికలు కూడా పూర్తి చేసుకున్నాం. నూతన మహిళాశాఖ సభ్యులకు అభినందనలు తెలుపుతతున్నాం. అందరి సమన్వయంలో మంచి కార్యక్రమాలతో పాటు పునర్నిర్మాణపు పనులు కూడా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాం. అయితే, మహాసభలో జరిగే ప్రతి అంశానికి సభ్యుల, శ్రేయోభిలాషుల సహకారం అనివార్యం. మీరందరి సహాయ సహకారాలు లేకుండా ఏ కార్యవర్గం అయినా విజయం సాధించలేదు.

'దర్పణం' మనందరి మానస పుత్రిక. ప్రతినెలా మీకు అందిస్తాం. మీ రచనలు, వ్యాసాలు, మీరు సాధించిన విజయాల గురించి రాసిపంపండి. పరిశీలించి ప్రచురిస్తాం.

మీ అందరి ఆశీస్సులను అభిలషిస్తూ...

ధన్యవాదములతో...,

**సంగం ఏక్‌నాథ్**
**అధ్యక్షుడు**

**యాపురం వెంకటేశ్వర్**
**ప్రధాన కార్యదర్శి**

# ఘర్షణ

- గాలి మురళీధర్
సెల్: 09967829399

సప్త సముద్రాలు దాటాలన్న
గుండెను బేజారు కానీయకు..

అష్టకష్టాలు ఒక్కటై ఆవహించినా
అధైర్యపడకు...
పోరాడిన ప్రతిసారి గెలవాలని లేదు
అయినా...
గెలుపు మెట్లని పేర్చక మానకు...
మృత్యువు నీ ముందు నిలబడ్డా
ముఖాన చిర్నవ్వు చెదరనీయకు...

నీ సమస్యలు నీవే
చేయూత కోసం పరుగులు తీయకు
గెలుపు విలువ తగ్గుతుంది మరి...
నీ కాళ్ళను తాకే చేతులు
నిన్ను కిందికి లాగుతాయో
అందలమెక్కిస్తాయో .. గమనించుకో...

దు:ఖపు నీటిని తోడుకోకు
జ్వలించే నిప్పును ఆర్పుకోకు
గ్రహాల గమనానికి
నీ ఉత్థానపతనాలకు ఏమిటి లింకు..?
నీ పథసారథివి నీవే..
నీ ప్రగతి పథ నిర్దేశకుడివి కూడా నీవే..

అప్పుడు విజయాలు నీకు పాన్పులవుతాయి
నిన్నా మొన్నా అవహేళన చేసినవారే
నేడు నీకు సలాం కొడతారు...
బాధల్లో భుజం తట్టని వారు
నిన్ను భుజాన మోస్తరు..
నీ భజన కూడా చేస్తరు...!

❋❋❋

# సభ్యుల మనోగతం

## నాణ్యత పెంచండి

చాలా రోజుల తర్వాత దర్పణం చూసి చాలా సంతోషం వేసింది. మహాసభ కార్యక్రమాలు, సభ్యుల కవితలు, వ్యాసాలు, వారి మనోభావాలు, మరెన్నో విషయాలు తెలుసుకొనుటకు ఒక సాధనమే ఈ దర్పణం. ఈ పత్రికను రెగ్యులర్‌గా ముద్రించమని కోరుతున్నాను. జులై సంచికలో విషయాలు బాగానే ఉన్నా కొన్ని చోట్ల నాణ్యత లోపించింది. ముమ్ముందు అలాంటి లోపాలను సరిదిద్దుకుంటారనీ ఆశిస్తున్నాను.

– జక్కని శ్రీనివాస్

## చక్కగా ఉంది

ఈ మధ్యే ముంబయికి వచ్చిన నేను దర్పణం చూశాను. చాలా బావుంది. ఆంధ్రమహాసభ ఎన్నికల గురించి చక్కగా వివరించారు. కవితలు కూడా బాగున్నాయి. అమరగాయకుడు రామకృష్ణ గురించి రాసిన వ్యాసం ఎంతో సమాచారయుక్తంగా ఉంది. మాకు తెలియని ఎన్నో విషయాలు అందులో పొందుపరిచారు. పుష్కరాల వ్యాసం కూడా సందర్భానుసారంగా ఉంది. శిక్ష అనే కథ కూడా విభిన్నంగా ఉంది. మహాసభ కార్యవర్గానికి, సంపాదకులకు ధన్యవాదములు.

– పోలప్రగడ రాజ్యలక్ష్మి
(సీనియర్ రచయిత్రి, ఫోన్ ద్వారా...)

## సమాచారం అందుతోంది

మహాసభలో జరిగే కార్యక్రమాలకు అప్పుడప్పుడు మేం రాలేకపోయినప్పటికీ దర్పణం ద్వారా అన్ని విషయాలు తెలుసుకునే చక్కని అవకాశం కల్పిస్తున్నందుకు మీ అందరికీ ధన్యవాదములు. ముంబయిలాంటి మహానగరంలో లక్షల మంది తెలుగు జనం ఉన్నప్పటికీ ఒక్క తెలుగు పత్రిక లేకపోవడం శోచనీయం. అది మన దర్పణం తీరుస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. కొంచం ఆర్థికభారం పడినప్పటికీ ఈ దర్పణాన్ని ముంబయి తెలుగు ప్రజల మనోదర్పణంగా తీసుకురావాలని మనవి చేస్తున్నాను.

– జక్కుల తిరుపతి

**జరిగిన కార్యక్రమాలు**

**వాలీబాల్ అకాడెమీ**
**తేది: 5 ఆగష్ట్, 2015, బుధవారం**







ఆంధ్రమహాసభ లక్ష్యాలలో సాహితీ, సంస్కృతి, కళల పరిరక్షణతో పాటు తెలుగు యువతలో క్రీడాభిమానాన్ని పెంచడం, వారిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దడం కూడా ఉన్నాయి. క్యారం, బ్యాడ్మింటన్, క్రికెట్ లాంటి ఆటలు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. వాటితో పాటు వాలీబాల్ క్రీడను కూడా ప్రోత్సహించాలనీ, ఆంధ్రమహాసభ అందుకు వేదిక కావాలని నిర్ణయించిన నేపథ్యంలో ఏర్పడిందే ఈ 'వాలీబాల్ అకాడెమీ..'

5 ఆగష్ట్ నాడు దీనికి శ్రీకారం జరిగింది. ఆంధ్రమహాసభ అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్‌లు వాలీబాల్ కోర్టులో బంతిని సర్వీస్ చేసి దీన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రమహాసభలో సాహితీ, క్రీడా విభాగ ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర సమన్వయ కర్తగా వ్యవహరించారు.

ఈ సందర్భంగా అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్ మాట్లాడుతూ, 'మహాసభ లక్ష్యాలు సాధించే దిశగా ముమ్మరంగా ప్రయత్నిస్తామనీ, వాలీబాల్ ఆటలో మన యువతను ప్రోత్సహించేందుకు జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు జరిగే టోర్నమెంట్‌లో మహాసభ తరపున టీంను పంపించేందుకు కృషి చేస్తామనీ, తెలుగు క్రీడాకారులు మహాసభను సంప్రదించాలనీ...' అన్నారు.

ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ మాట్లాడుతూ, 'క్రీడాకారులకు అన్నిరకాల తగిన ప్రోత్సాహం అందించేందుకు మహాసభ ఎప్పటికీ ముందుంటుందనీ, తెలుగువారు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలన్నదే మహాసభ ధ్యేయం..' అని అన్నారు.

ప్రారంభోత్సవం తర్వాత క్రీడాకారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. సంయుక్త కార్యదర్శి పిట్ల బాలక్రిష్ణ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమానికి కోశాధికారి బడుగు విశ్వనాథ్, కార్యవర్గ సభ్యులు చిలివేరి గోవర్ధన్ తదితరులు హాజరయ్యారు.






**జరిగిన కార్యక్రమాలు**

**మహిళాశాఖ**
**ఎన్నికలు**
**తేది: 17 ఆగస్ట్, 2015,**





ఆంధ్రమహాసభ మహిళాశాఖకు ఒక మహత్తరమైన చరిత్ర ఉంది. ఎందరో గొప్పగొప్ప మహిళామణులు మహిళా శాఖకు సేవలందించారు. విభిన్న రంగాల్లో శిఖరాగ్రం చేరుకున్న మరెందరో మహిళామణుల్ని మహాసభకు రప్పించి కార్యక్రమాలు నిర్వహించారు. మహాసభలో విహారయాత్రలు, వ్రతాలు, పూజలు, సాంప్రదాయ క్రతువులు, వివాహవేదికలు లాంటి ఎన్నో వైవిధ్యభరితమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళాశాఖ ఒక ప్రత్యేకమైన గుర్తింపుతో సాగుతోంది.

అలాంటి మహిళాశాఖకు తేది 17 ఆగస్ట్, 2015 నాడు ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల నిర్వహణాధికారిగా ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ వ్యవహరించారు. అర్హులైన అభ్యర్థుల నామినేషన్‌ల జాబితాను 15 ఆగస్ట్ నాడు నోటీసు బోర్డుపై పెట్టారు.

ఆంధ్రమహాసభ మహిళాశాఖ చరిత్రలో ఇంతవరకు ఎన్నికలనేవి ఏకగ్రీవంగానే జరుగుతూ వస్తున్నాయి. అయితే ఈసారి అధ్యక్షపదవి కోసం రాధామోహన్, మంచికంటి మేఘమాల ఇద్దరి పేర్లు చివరి జాబితాలో మిగిలిపోవడం వల్ల ఉత్కంఠ ఏర్పడింది.

వగలు మూడు గంటలకు ముందుగా సర్వసభ్యసమావేశం నిర్వహించారు. అధ్యక్షపదవికి పోటీ తప్పదని తేలిపోవడంతో ఎన్నడూ జరగని విధంగా జరగడం మహిళాశాఖ చరిత్రలో లేకపోవడం వల్ల సభ్యులు తర్జనభర్జనకు లోనయ్యారు.

కొందరు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికలు అయితే బాగుంటుందనే అభిప్రాయాన్ని వెల్లడించారు. చివరకు మేకల రాధామోహన్ అధ్యక్షబరిలోంచి తప్పుకోవడంతో మంచికంటి మేఘమాలను అధ్యక్షురాలిగా ప్రకటించారు.


మిగతా పదవులకు పోటీ లేనందువల్ల ఎన్నికల అధికారిగా కొనసాగిన యాపురం వేంకటేశ్వర్ గరుడపల్లి బాలామణిని కార్యదర్శిగా, తాడేపల్లి కరుణశ్రీ, యత్తం లత, శ్యామల రాంమోహన్, బెహరా లలిత, రత్నకుమారి, ఇ.విజయలక్ష్మి, ఇ.ప్రియంవద, పద్మారాజ్‌కుమార్‌లను సభ్యులుగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

ఈ ఎన్నికల్లో గెలుపొందిన వారికి తాజా మాజీ అధ్యక్షురాలు తురగా జయశ్యామల అభినందనలు తెలిపారు. నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైన మేఘమాల మాట్లాడుతూ, 'మహిళాశాఖ ఔన్నత్యాన్ని కాపాడుతామనీ, మంచి మంచి కార్యక్రమాలు నిర్వహించి మహిళాసభ్యుల్లో చైతన్యస్ఫూర్తిని రగిలించేందుకు ప్రయత్నిస్తామనీ..' అన్నారు.

ఈ ఎన్నికల సభలో సీనియర్ సభ్యులు టి.కమలకుమారి, సంగెవేని విజయ, పిల్లమారపు పద్మ, నడిమెట్ల భారతి, రాధామోహన్, టి.అపరాజిత, కే.సూర్యప్రభ, పి.దేవీరావు, జి.శోభ తదితరులు పాల్గొన్నారు.

తర్వాత జరిగిన కార్యవర్గ సమావేశంలో ఉపాధ్యక్షురాలిగా బెహరా లలిత, సంయుక్త కార్యదర్శిగా తాడేపల్లి కరుణశ్రీ, కోఆప్ట్ సభ్యురాలిగా అనితా చెట్టి, సలహాదారుగా తురగా జయశ్యామలను ఎన్నుకున్నారు.

❀❀❀



## జరిగిన కార్యక్రమాలు

# స్వాతంత్ర్య దినోత్సవం

**తేది: 15 అగస్టు, 2015, శనివారం**

**ఉ॥ 10.00 గం॥**





ఆంధ్రమహాసభలో 69వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం తొమ్మిది గంటల నుండే మహాసభ ప్రాంగణంలో పండగ వాతావరణం నెలకొంది. మహాసభ ధర్మకర్తల మండలి సభ్యులు, కార్యవర్గ సభ్యులు, మహిళా సభ్యులతో పాటు వివిధ స్కూళ్ళ నుండి విద్యార్థులు, వారి తలిదండ్రులు భారీ సంఖ్యలో చేరుకున్నారు. మహాసభ ప్రాంగణాన్ని తోరణాలతో జాతీయ పతాకాలతో అలంకరించారు.

దేశభక్తి గీతాల నేపథ్యంలో ఉదయం 10గంటలకు మహాసభ అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్ జాతీయపతాకాన్న ఎగరవేశారు. జాతీయగీతాలాపన తర్వాత మిఠాయిలు పంచారు. తర్వాత మహాసభ సభాప్రాంగణానికి వేదికను మార్చారు. ఈసారి సభాప్రాంగణం కిక్కిరిసిపోయింది. జనం భారీ సంఖ్యలో కార్యక్రమానికి తరలి రావడం విశేషం. గురు రామచంద్రమూర్తి అధ్వర్యంలో పలు సంగీత, నృత్యకార్యక్రమాలు జరిగాయి. పిల్లలు చేసిన పలురకాల నృత్యవిన్యాసాలు సభికుల్ని అబ్బురపరిచాయి.

సాంస్కృతిక కార్యక్రమాలకు మహాసభ సాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షులు వేముల మనోహర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

సభాకార్యక్రమానికి తొలుత ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ స్వాగతం పలికి, ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐపీఎస్ అధికారి, అధనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డా॥కె.వెంకటేశం, గౌరవఅతిథి ఐఆర్ఎస్ అధికారి చాగంటి సంజీవ్ గార్లను వేదికపైకి ఆహ్వానించారు. వీరితో పాటు ధర్మకర్తల మండలి చైర్మెన్ పోతు రాజారాం, అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్, ఉపాధ్యక్షులు ద్యావరిశెట్టి గంగాధర్, వేముల మనోహర్, సంగెవేని రవీంద్ర, కోశాధికారి బడుగు విశ్వనాథ్, మహిళాశాఖ అధ్యక్షురాలు తురగా జయశ్యామల తదితరులను వేదికనలంకరించారు.

జ్యోతిప్రజ్వలన అనంతరం మహాసభ పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు ద్యావరిశెట్టి గంగాధర్ సభకు మరొక్కసారి స్వాగతం పలికి కార్యక్రమాల వివరాలను అందించారు. ముఖ్యఅతిథి వెంకటేశం, గౌరవ అతిథి సంజీవ్ గార్లను సాహిత్య విభాగ ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర సభకు పరిచయం చేశారు. ఆంధ్రమహాసభ తరఫున అతిథుల్ని పూలగుచ్ఛం, శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.

గౌరవ అతిథి చాగంటి సంజీవ్ మాట్లాడుతూ, 'తెలుగు భాష తేనెకన్న తీయనైనదనీ, తెలుగు వారు కూడా ఎంతో సంస్కారవంతులని, ప్రపంచంలో తెలుగువారు ఎక్కడికి వలస వెళ్ళినా అక్కడ సోదరభావంతో మెలుగుతారనీ, అందుకే ప్రతి చోట తెలుగువారిని అయా ప్రాంతాల ప్రజలు ఎంతో ఆదరంగా చూస్తారనీ, ఆంధ్రమహాసభ ఎన్నో సాహితీ, సాంస్కృతి కార్యక్రమాలు









నిర్వహించడం అభినందనీయమని..' అన్నారు.

తర్వాత ముఖ్యఅతిథి డా॥ కె. వెంకటేశం మాట్లాడుతూ, 'ప్రతి మనిషిలో ఒక పరమహంస దాగి ఉంటాడనీ, అయితే సమాజం పట్ల, మానవత్వం పట్ల సరైన అవగాహన పెంచుకొని, పట్టుదలతో, చిత్తశుద్ధితో, నిజాయితీతో వ్యవహరించినప్పుడే మనలోని పరమహంస వెలుగులోకి వస్తాడనీ అన్నారు.

'విద్యార్థులు అంకితభావంతో చదువుకొని జీవితంలో పైకి వచ్చినప్పుడే దేశం ముందంజ వేస్తుందనీ, ముంబైలో తెలుగువారంతా కుల, మత, ప్రాంతాలకు అతీతంగా విశాల భావజాలంతో ఉన్నప్పుడే ఐక్యత ఏర్పడుతుందనీ, ముంబయిలో తెలుగువారిని ఐక్యపరిచేందుకు మహాసభ కృషి చేయాలనీ..', ఆయన అన్నారు.

ప్రసంగాల తదుపరి పదవ, పన్నెండవ తరగతుల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులి ఘనంగా సన్మానించారు. రెండు తరగతుల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సంపాదించుకున్న విద్యార్థులకు నగదు బహుమతి కూడా అందించారు. విద్యార్థుల సన్మాన కార్యక్రమాన్ని పరిపాలన శాఖ సంయుక్త కార్యదర్శి యెలిగేటి రాజ్‌కుమార్, సాహిత్య విభాగ సంయుక్త కార్యదర్శి పిట్ల బాలక్రిష్ణ, సాంస్కృతిక శాఖ సంయుక్త కార్యదర్శి అల్లం నాగేశ్వరరావు నిర్వహించారు.

వేదికపై విద్యార్థులను నియంత్రించేందుకు మహాసభ కార్యవర్గ సభ్యులు చిల్వేరి గోవర్ధన్, గాలి మురళీధర్, మచ్చ సుజాత విశేషంగా కృషి చేశారు.

ధర్మకర్తల మండలి సభ్యులు మార్గం రాజ్‌పాల్, రాజగిరి అశోక్, నీల నాగేశ్వరరావు, మహాసభ పీఆర్వో కటుకం గణేశ్, మహిళా శాఖ అధ్యక్షురాలు తురగా జయశ్యామల, కార్యదర్శి యత్తలం లత, కార్యవర్గ సభ్యులు బొమ్మకంటి కైలాశ్, డా॥దంతాల పురుషోత్తం, గంజి గోవర్ధన్, కోఆప్ట్ సభ్యులు బోగా సదానంద్, స్పెషల్ ఇన్వైటీ కళ్యాణపు రవీందర్, పొన్న శ్రీనివాస్, మహిళా కార్యవర్గ సభ్యురాలు బెహరా లలిత చేతుల మీదుగా కూడా విద్యార్థులను సన్మానించారు.

వీరేగాకుండా పూజామందిరం ట్రస్ట్ చైర్మెన్ ఏఎస్ఆర్ కృష్ణప్రసాద్, కార్యదర్శి ఎస్వీ రామారావుగారి చేతుల మీదుగా కూడా విద్యార్థుల్ని సన్మానించారు. గురు రామచంద్రమూర్తి గారిని, గురు స గారిని కూడా సభాముఖంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి సాహిత్య విభాగ ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర వ్యాఖ్యాతగా వ్యవహరించారు. సంయుక్త కార్యదర్శి పిట్ల బాలక్రిష్ణ వందన సమర్పణ గావించారు. విచ్చేసిన అతిథులకు, ఆహ్వానితులకు, విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి రుచికరమైన తెలుగువారి భోజనాల్ని వడ్డించారు.

**విద్య ఒకటే కాదు...**
**విద్యతో పాటు**
**విచక్షణాజ్ఞానం**
**కూడ**
**పెంచుకోవాలి.**



సమస్త తెలుగు ప్రజలందరికీ

## వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు

# SVR HOME FOODS


Building No 4A, Gala No. 003, Govandi, Mumbai - 400 043

**శుభవార్త..! శుభవార్త..!! శుభవార్త...!!**

ముంబయిలో తెలుగు / తెలంగాణ రుచుల కోసం తపన పడుతున్నారా..?
అయితే త్వరలోనే మీ ముందుకు సకినాలు, గారెలు లాంటి
అచ్చ తెలుగు తినుబండారాలు రాబోతున్నాయి.




శ్రేష్టమైన దినుసులతో, అమ్మ చేసిన వంటలా రుచికరంగా ఉండే
సకినాలు, గారెలు ఇప్పుడు మీ ముంగిట్లోకి వస్తున్నాయి.



కరకరలాడే సకినాలు, చేగోడీలు, రకరకాలైన గారెలు
(ఉదా: పల్లి, నువ్వుల, పప్పు గారెల్లాంటివి) ఎన్నో రుచులు మీకు అందిస్తాం.



పరాయి రాష్ట్రంలో స్థిరపడ్డ మనకు,
మన పిల్లలకు మన సాంప్రదాయ వంటల రుచి చూపించాలి.
మన సాంస్కృతిక వారసత్వాన్ని పరిచయం చేయాలి.



గారెలు, సకినాలు లేని ఇల్లు ఉండదు కదా..!
వేగవంతమైన జీవితంలో అవి చేసుకునే సమయం ఉండడం లేదు.
అందుకే మీకు... మీకు నచ్చిన, మీరు మెచ్చే సకినాలు,
గారెలు, చేగోడీలు మేం అందిస్తాం.

*మన రాష్ట్రం.. మన రుచులు... మన సాంప్రదాయం.. మన ఊరు.. మన సకినాలు.. మన గారెలు..!*
*ఇప్పుడే ఆర్డరు చేయండి..! మరిచిపోతున్న మన తెలుగు / తెలంగాణా రుచుల్ని ఆస్వాదించండి..!!*

**సంప్రదించండి**
**099678 29399 / 099309 01090 / 099871 45310**

Advt

**కేవలం మహిళల ద్వారా నిర్వహిస్తున్న సంస్థ...! ప్రతి తెలుగు కుటుంబం కోసం రుచులు...!!**

జరిగిన కార్యక్రమాలు

## తెలుగు శాసనసభ సభ్యులకు ఘనసన్మానం

**తేది: 26 ఆగష్టు, 2015**



ముంబయికి విచ్చేసిన తెలుగు ప్రముఖుల్ని, సాహితీ, సాంస్కృతిక ప్రతినిధుల్ని, శాసనసభ, లోక్‌సభ సభ్యుల్ని మహాసభకు ఆహ్వానించి సన్మానించడం ఆంధ్రమహాసభ ఆనవాయితీగా పాటిస్తోంది. తద్వారా ఆంధ్రమహాసభ గౌరవాన్ని విభిన్న ప్రాంతాలలో విస్తరించుకుంటోంది. మానవ సంబంధాలతో పాటు సాహితీ, సంస్కృతుల, రాజకీయ పరిచయాన్ని పెంచుకుంటోంది. తెలుగు రాష్ట్రాల నుండి విచ్చేసిన ప్రముఖుల్ని ఆత్మీయ అతిథులుగా భావిస్తోంది.

తెలంగాణకు చెందిన లోక్‌సభ సభ్యురాలు కల్వకుంట్ల కవిత నేతృత్వంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్, ఆర్మూర్ నియోజకవర్గానికి చెందిన శాసనసభ సభ్యులు ఏ.జీవన్‌రెడ్డి, బాల్కొండ శాసనసభ సభ్యులు ప్రశాంత్‌రెడ్డి, జగిత్యాల టీఆర్ఎస్ ఇంచార్జి డా॥ సంజయ్‌కుమార్ తదితరులు ముఖ్యమంత్రి ఫడ్నవీస్‌ను, గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావును కలిసి తెలంగాణ ప్రాంత రైతులు, సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న కట్టడాలు తదితర అంశాలపై చర్చించేందుకు అధికారికంగా ముంబై పర్యటనకు విచ్చేశారు. కవిత చర్చల అనంతరం వెళ్ళిపోగా శాసనసభ సభ్యులు ఆంధ్రమహాసభ ఆహ్వానంపై మహాసభను సందర్శించారు.



ఈ సందర్భంగా ఆంధ్రమహాసభ సమావేశ గదిలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ పోతు రాజారాం,కార్యదర్శి అనుమల్ల రమేశ్, సభ్యులు మగ్గి జనార్దన్, రాజగిరి అశోక్, మార్గం రాజ్‌పాల్, నీల నాగేశ్వరరావు, అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్, ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర, సంయుక్త కార్యదర్శి యెలిగేటి రాజ్‌కుమార్, పిట్ల బాలక్రిష్ణ, కోశాధికారి బడుగు విశ్వనాథ్, పీఆర్వో కటుకం గణేశ్, సభ్యులు డా॥దంతాల పురుషోత్తం, గాలి మురళీధర్, మహిళాశాఖ అధ్యక్షురాలు మంచికంటి మేఘమాల, కార్యదర్శి బాలామణి సమక్షంలో అతిథుల్ని ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా శాసనసభ సభ్యులు మాట్లాడుతూ, 'తెలంగాణ ప్రజలెక్కడ ఉన్న తమ వంతు సహకారం ఉంటుందనీ, ముంబయిలాంటి మహానగరంలో ప్రాంతాలకతీతంగా తమవంతు సహకారం అందిస్తామనీ..' అన్నారు.

ఈ సన్మాన కార్యక్రమానికి మాజీ అధ్యక్షులు సంకు సుధాకర్, మాజీ ప్రధాన కార్యదర్శి బోగా సహదేవ్, మాజీ బీవోటీ చైర్మెన్ తాటికొండ భూమేశ్వర్, మాజీ ఉపాధ్యక్షులు గట్టు నర్సయ్య, పద్మశాలి సమాజ సుధారక మండలి అధ్యక్షులు వాసాల శ్రీహరి (వంశీ), నవీముంబయి బీజేపీ అధ్యక్షులు సీవీ రెడ్డి తదితర ప్రముఖులెందరో పాల్గొన్నారు.

సాహిత్య విభాగ ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర వందన సమర్పణ చేశారు.

# మరో పోరాటం

- నాగెళ్ళ దేవానంద్.
సెల్: 098202 77219

వాడు పోయే
వీడొచ్చె
కోటి ఆశలతో వచ్చిన తెలంగాణాలో
చావుదప్పు మోగవట్టె...

ధనిక రాష్ట్రమనిరి
దయలేని పాలకులు
కాన్వాయ్ కార్ల మీదున్న దృష్టి
రైతుల కన్నీళ్ళ మీద లేదాయె...

మన భూములనిరి
మన నీళ్ళనిరి
కోటి రత్నాల వీణ అంటూ
కోట్ల జనాలను మభ్యపెట్టిరి..
కుర్చీల మీద లెక్కలేని హామీలు
నేల మీద బుక్కెడు బువ్వే లేని గరీబులు...

తెలంగాణ ఎవలకు భాయి..?

కూలిపోయిన దొరల గడీలు
తిరిగి కట్టదానికా...
నేటి తరానికి నాటి నిజాం
నికృష్ట పాలనను చూపించదానికా...
కోటి రత్నాలు మీకు
ఉరితాళ్ళు పురుగు మందులు మాకా...?

పెత్తందారికి చరమగీతం పాడేందుకు
పేదల హక్కుల సాధనకు
మరో పోరాటం చేయక తప్పదేమో...?

❀❀❀

# నవ్వించే పద్యాలు

నమ్మకు నీటి కొళాయిని
నమ్మకుమీ నగరమందు నడచెడు బస్సున్
నమ్మకు విద్యుత్ సరఫర
నమ్మకు ధరవరలు తగ్గుననుచున్ పూభా...!

మద్యమును త్రాగరాదని
హృద్యముగ నుపన్యసించు హిత బోధకుడే
సద్యోహర్షమ్మిడు నని
మద్యము సేవించుచుండు మహిలో పూభా..!

పది బ్యాంక్ దోపిడీలకు
పది యువతుల బట్టి మానభంగములటుపై
పది హత్యలకున్ బాధ్యుడె
పదుగురులో నేడు గొప్పవాడుర పూభా...!

(పూభా అనే కలం పేరుతో రాసిన ఈ కవి అసలు పేరు రంగుడు వేంకట రమణమూర్తి. ఇతడు శ్రీకాకుళం జిల్లా, సుభద్రాపురంలో జన్మించాడు.)

❀❀❀





## Gangadhar Pillamarapu

CM Club, MDRT(USA), & Empowered Agent

**Mob: 9004039150 / 9322218929**

Email - pginvestus@yahoo.com Tel.: 022-24913408

PG INVESTMENT SHOP

# I Can Help You !

☑ Select your long time pending issues

- ☐ Your Insurance policy Lapsed/ Surrender/ Maturity/Loan/ any Corrections
- ☐ Any Mediclaim issues Cashless/ Reimbursement/ Portability
- ☐ Insurance for Two & Four Wheelers
- ☐ Looking for New Passport or Renewal for Assistance
- ☐ Income Tax Filing Returns Employee/ Business
- ☐ New Pancard or Correction in Pan details etc.,
- ☐ Mutual Fund Redumption/ New Investment
- ☐ Any other requirement : Insurance, Investments & Tax related

*Offering Insurance & Investment Solutions*

| | | | |
|---|---|---|---|
| Two & Four Wheeler | STAR | HDFC DEPOSITS | LIC भारतीय जीवन बीमा निगम LIFE INSURANCE CORPORATION OF INDIA Jeevan Rakshak |
| Insurance Cover | Take Care of Your Family Health | Safe, Secured, High Interest | Aam Aadhami Policy |
| LIC भारतीय जीवन बीमा निगम LIFE INSURANCE CORPORATION OF INDIA Jeevan Anand | SHRIRAM CHITS EMPOWERING PEOPLE THROUGH PROSPERITY |  PASSPORT |  Mutual Funds A Better way of Investment |
| Jindagi Ke Saath Bhi, Jindagi Ke Baad Bhi.. | Chit Funds FD, Business Loans Life Insurance | New & Renewal Passport Assistance | Mutual Funds SIP & Lumpsum |

Advt

## జరిగిన కార్యక్రమాలు

**తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా ఎన్నీల ముచ్చట్లు**
**తేది: 30 ఆగష్టు, 2015**





ఆంధ్రమహాసభలో స్థానిక కవుల్ని, రచయితల్ని ప్రోత్సహిస్తూ, సాహితీవాతావరణాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతి నెల పౌర్ణమిని పురస్కరించుకొని 'ఎన్నీల ముచ్చట్లు' కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున విషయం తెలిసిందే. ఈసారి తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా 30 ఆగష్ట్ నాడు ఎన్నీల ముచ్చట్లు కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా 'ముంబయిలో తెలుగు భాష – సామాజిక పరిస్థితులు', 'రెండు రాష్ట్రాల నేపథ్యంలో ముంబయిలో తెలుగువారి ఐక్యత', 'విద్య, వైద్య, సామాజిక రంగాల్లో తెలుగువారు ఎదుర్కొంటున్న సమస్యలు' అనే అంశాలపై ప్రముఖుల చేత ప్రత్యేకంగా పత్రసమర్పణ గావించారు.

తొలుత ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ సభకు స్వాగతం పలికారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ పోతు రాజారాం, అధ్యక్షులు సంగం ఏక్‌నాథ్, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్, గౌరవ అతిథులు బైరి రామస్వామి, ప్రముఖ భాషాపండితులు సాంపుతి సురేంద్రనాథ్, సాహిత్య విభాగ ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర, సంయుక్త కార్యదర్శి



పిట్ల బాలక్రిష్ణ, మహిళాశాఖ అధ్యక్షురాలు మంచికంటి మేఘమాల వేదికనలంకరించారు.

జ్యోతి ప్రజ్వలానంతరం మాజీ ఉపాధ్యక్షులు గట్టు నర్సయ్య తెలుగు భాషోన్నతి గీతాన్ని అలాపించారు. అన్నపూర్ణ ప్రార్థన గీతం పాడారు. సాహిత్య విభాగ ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర సభను నిర్వహించారు.

'ముంబయిలో తెలుగు భాష – సామాజిక పరిస్థితులు' అనే అంశం పై సురేంద్రనాథ్ ప్రసంగిస్తూ, ముంబయిలో తెలుగు భాషా వికాసంలో ఎదుర్కొంటున్న పలు సమస్యల్ని ఎత్తి చూపారు. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఆయన ప్రసంగం సభికుల్లో ఆలోచనలు రేకెత్తించింది. (ఈ ప్రసంగం లిఖితపూర్వకంగా ఇంకా మాకు అందలేదు. అందుకే ఈ సంచికలో ప్రచురించలేకపోతున్నాం.)

రెండవ అంశమైన 'రెండు రాష్ట్రాల నేపథ్యంలో ముంబయిలో తెలుగువారి ఐక్యత' అనే అంశంపై పోతు రాజారాం విశ్లేషణాత్మకంగా ప్రసంగించారు.(ఇదే సంచికలో ఆ ప్రసంగపాఠాన్ని పొందుపరుస్తున్నాం.)

మూడవ అంశమైన 'విద్య, వైద్య, సామాజిక రంగాల్లో తెలుగువారు ఎదుర్కొంటున్న సమస్యలు' అనే కీలకాంశం పై ప్రముఖ పాత్రికేయులు, మహారాష్ట్ర సాక్షి దినపత్రిక బ్యూరో ఇంచార్జి గుండారి శ్రీనివాస్ మాట్లాడారు. (ఈ ప్రసంగపాఠాన్ని కూడా ఇక్కడ పొందుపరిచాం.)

ఇదే వేదికపై జరిగిన కవి సమ్మేళనంలో ముందుగా తెలుగు భాష గురించి మాజీ అధ్యక్షులు ఏ.మల్లికార్జునరెడ్డి, డా।। హరికిషన్, ప్రస్తుత కోశాధికారి బడుగు విశ్వనాథ్, రాధామోహన్, మండల గుర్నాద్ తదితరులు ప్రసంగించారు.

భీవండి నుండి ప్రత్యేకంగా ఈ కార్యక్రమం కోసం విచ్చేసిన డా।। పాము మనోహర్, వడిగొప్పుల శంకర్, గండూరి లక్ష్మీనారాయణ, కట్ట బ్రహ్మయ్య, శివకుమార్ తదితరులు చేసిన







కవితాపఠనం సాహిత్యాభిమానుల్ని అలరించింది. ముంబయికి చెందిన అంబల్ల జనార్ధన్, యెల్దె సుదర్శన్ పద్మశాలి, ఎన్.ఎల్లప్ప, దుర్గేశ్, నాగెళ్ళ దేవానంద్, గాలి మురళీధర్, ఏవీ అనంతరాం, గుర్రం శ్రీనివాస్, గుర్రం బాలరాజు, జి.విజయలక్ష్మి, తదితరులు కవితలు వినిపించారు. చివరగా గౌరవ అతిథి బైరి రామస్వామి చేసిన ప్రసంగం ఉత్తేజంగా సాగింది. భాషా వికాసంలో ఎదుర్కొంటున్న పలు సమస్యల్ని ప్రస్తావిస్తూ ఎన్నో సూచనలు చేసిన రామస్వామి ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి కార్యదర్శి అనుమల్ల రమేశ్, సభ్యులు రాజగిరి అశోక్, మర్రి జనార్ధన్, పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు ద్యావరిశెట్టి గంగాధర్, సంయుక్త కార్యదర్శి ఏవీ నాగేశ్వరరావు, సభ్యులు డా॥ గుజ్జేటి గంగాధర్, గంజి గోవర్ధన్, బోగా సదానంద్, వాసాల గంగాధర్, మహిళాశాఖ కార్యదర్శి బాలామణి తదితరులతో పాటు ముంబయిలోని పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

సాహిత్య విభాగ సంయుక్త కార్యదర్శి పిట్ల బాలక్రిష్ణ వందన సమర్పణ గావించారు.



## ధర్మకర్తల మాట



ఒక సానుకూల మార్పు దిశగా మహాసభ ప్రస్థానిస్తున్న ఈ సమయంలో ధర్మకర్తల మండలి సభ్యులుగా మా బాధ్యతను మేం అనుక్షణం అనుభూతి చెందుతున్నాం. మా కర్తవ్యాన్ని విస్మరించకుండా ఆంధ్రమహాసభ రీడెవలప్‌మెంట్ కోసం తీసుకోవాల్సిన చర్యల పట్ల మేం పూర్తిగా కార్యవర్గంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నాం.

దాదాపు తొమ్మిది దశాబ్దాల క్రితం ఎందరో మహనీయుల త్యాగఫలితంగా ఏర్పాటైన మహాసభ మన తెలుగువారి స్వాభిమానానికి ప్రతీక అనే మాటను మేం సదా స్మరించుకుంటాం. ఆ కీర్తికిరీటానికి అనుగుణంగానే మేం ఈ రీడెవలప్‌మెంట్ పనుల్ని కొనసాగిస్తాం. అనుకున్నవన్ని అనుకున్నట్లే జరిగితే త్వరలోనే ఈ పనులు ప్రారంభం అవుతాయి. మరికొంత కాలానికి పూర్తిగా ఆధునిక అవసరాలకు అనుగుణంగా మారిపోయిన ఆంధ్రమహాసభను మీ ముందు ఆవిష్కరిస్తామనే నమ్మకం మాకుంది

మార్పు సహజమే కదా..! ప్రపంచమంతా గ్లోబలైజేషన్ ప్రభావం వల్ల కుగ్రామంగా మారిన నేపథ్యంలో మనం మార్పును ఆపాలనుకోవడం అసాధ్యం. అయినా కొందరు ఉండొచ్చు. ప్రతి పనిని అడ్డుకోవడమో, విమర్శించడమో చేసేవారుంటారు. కానీ, మన లక్ష్యం అభివృద్ధి అయినప్పుడు, మనం చిత్తశుద్ధితో ఉన్నప్పుడు గమ్యాన్ని దృష్టిలో పెట్టుకోవాలి కానీ మీనమేషాలు లెక్కిస్తూ కూర్చుంటే పనులు కడతేరవు. మీరంతా సహకారాన్ని వ్యక్తీకరించారు.

మీ అందరి సహాయ సహకారాలే ఆంధ్రమహాసభ నిర్వాహకులకు అంతులేని బలం. ప్రస్తుత మహాసభ కట్టడం పలు చోట్ల శిథిలావస్థకు చేరుకుంది. అన్ని చోట్ల నీరు కారడం వల్ల గోడలు, ఫర్నిచర్ కూడా దెబ్బతింటోంది. అందుకే మీ అందరి అనుమతితోనే మేం ముందుకు సాగుతున్నాం.

ఈ ప్రయాణం అప్రతిహతంగా సాగాలనీ, పూర్తిగా ఆధునికంగా రూపుదిద్దుకున్న ఆంధ్ర మహాసభ త్వరలోనే మన ముందు ఉండాలనీ కోరుకుంటూ, సదా మీ సహకారాన్ని ఆకాంక్షించే ...

**పోతు రాజారాం,**
చైర్మెన్, ధర్మకర్తల మండలి

**అనుమల్ల రమేశ్,**
కార్యదర్శి, ధర్మకర్తల మండల.



సమస్త తెలుగు ప్రజలందరికీ

# వినాయక చవితి

పర్వదిన సందర్భంగా

హృదయపూర్వక

# శుభాకాంక్షలు

విఘ్నేశ్వరుడు మీ జీవితంలోని

విఘ్నాలన్నింటిని తొలిగించి

మీకు ఆయురారోగ్య

అష్టయిశ్వైర్యాలను కలిగించాలనీ

మనసారా కోరుకుంటున్నాను..



ద్యావరిశెట్టి గంగాధర్.

అధ్యక్షులు : వివేక గ్రంథాలయం, ఖేడ్‌గల్లీ.

ఉపాధ్యక్షులు : ది బొంబాయి ఆంధ్రమహాసభ అండ్ జింఖానా, దాదర్.

ధర్మకర్త : పద్మశాలి మిత్ర మండలి, ప్రభాదేవి.

Advt

## మీకు తెలుసు కదా..!

మహాసభ అంటే కేవలం మనోరంజక కార్యక్రమాలు, కాలక్షేపాలే కావనీ, తెలుగు సాహితీ సంస్కృతులు పరిరక్షణ కేంద్రమనీ, తెలుగు ఐక్యతకు ప్రతీక అని **మీకు తెలుసు కదా..!** అంతేకాదండీ..! ఇంకా ఉన్నాయి..

### మీ భక్తి ప్రవృత్తుల కోసం..



మహాసభ ప్రాంగణంలోనే శ్రీ వెంకటేశ్వర దేవాలయం ఉంది. నిత్యపూజలతో కళకళలాడే ఆ స్వామివారిని దర్శించుకుంటే ఏ ఆపదలు రావనీ, ఆపదమొక్కుల వాడి ఆశీస్సులు అందరికీ అందుతాయనీ **మీకు తెలుసు కదా..!** అయితే ఇంకేం..? రండి..! సకుటుంబ సపరివారంగా మహాసభలో కొలువై ఉన్న ఏడుకొండలవాడిని దర్శించుకుని పాపపరిహారం పొందడమే కాకుండా మోక్షమార్గాన్ని సులభతరం చేసుకొండి..!

### మీ ఆరోగ్యం కోసం..



**'ఆరోగ్యమే మహాభాగ్యం'** అన్నారు పెద్దలు..మరి ఆరోగ్యం బాగుండాలంటే దేహం చురుకుగా ఉండాలి. దేహం ఆరోగ్యవంతంగా ఉంటే ఆలోచనలు నాణ్యంగా ఉంటాయి. మంచి ఆలోచనల కోసం, గొప్ప జీవితం కోసం దేహారోగ్యం ఎంతో అవసరం. దేహారోగ్యం కోసం మహాసభలో ఉచిత యోగా క్లాసెస్‌తో పాటు జింఖానాలో వ్యాయామ పరికరాలెన్నో ఉన్నాయి. ప్రతి ఉదయం మీరు జింఖానాకు వచ్చి వ్యాయామం చేసి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఆటలు ఆడుకోవచ్చు.. ఆనందం పంచుకోవచ్చు.. ఇవన్నీ **మీకు తెలుసు కదా..!**

### మీ విజ్ఞానం కోసం..



**పుస్తకం హస్త భూషణం** అన్నారు కదండీ..! అంతేకాదు.. పుస్తకాలు లేని ఇల్లు స్మశానంతో సమానమని కూడా అన్నారు. పుస్తకం మనిషి మస్తిష్కానికి ఎరువులాంటిది. అలాంటి విజ్ఞానజ్యోతుల్ని వెలిగించి పెంచే దాదాపు 8 వేల అమూల్యమైన గ్రంథాలెన్నో ఆంధ్రమహాసభలోని శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గ్రంథాలయంలో మీ కోసం ఎదురుచూస్తున్నాయనీ **మీకు తెలుసు కదా..!**

### మీ సంస్కృతి కోసం..



కళలు మన సంస్కృతికి తాళపు చెవులు. కళలు ఒక జాతికి ధృవీకరణ పత్రాలు. నాట్యం, గానం, సంగీతం, సాహిత్యం అన్నీ కూడా మనిషిలోని చీకటి తెరల్ని తొలగించి, వెలుగు కిరణాలకు స్వాగతం పలికే దీపదారులు. మహాసభలో వివిధ నాట్య రీతుల్ని నేర్పించే తరగతులు నిర్వహిస్తున్న విషయం **మీకు తెలుసు కదా..!**

వీటితోపాటు ప్రతి నెలా విజ్ఞానపరం, వినోద, ధార్మిక కార్యక్రమాలు, ఆరోగ్యశిబిరాలు, కౌన్సిలింగ్ ప్రోగ్రాములు రెగ్యులర్‌గా జరుగుతాయి. దర్పణంలో కార్యక్రమాల వివరాలు తెలుసుకొండి.. రండి..! ఆంధ్రమహాసభ మనది.. మనందరిది..! కార్యక్రమాల్ని విజయవంతం చేద్దాం..! మన స్వాభిమానాన్ని పెంచుకొందాం..!! ఇది

**మీకు తెలుసు కదా...!!**

సందర్భం

తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా పోతు రాజారాం గారి పత్ర సమర్పణ



## రెండు రాష్ట్రాల నేపథ్యంలో

# ముంబయిలో తెలుగు ప్రజల ఐక్యత

**ముందుగా ఆంధ్రమహాసభలో నిర్వహిస్తున్న ఈనాటి తెలుగు భాషా దినోత్సవం మరియు ఎన్నీల ముచ్చట్ల కార్యక్రమానికి విచ్చేసిన తెలుగు సోదరసోదరీమణులందరికీ నా నమస్కారములు.**

ఈనాడు నాకు ఇచ్చిన అంశం.. రెండు రాష్ట్రాల నేపథ్యంలో ముంబై తెలుగువారి ఐక్యత..

నిజం చెప్పాలంటే ప్రస్తుతం ఎంతో కీలకమైన అంశం ఇది. అంతేగాక, చాలా సున్నితమైన అంశం కూడా. చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన విషయం ఇది. ఒకప్పటి నైజాం ప్రాంతంలో ఆంధ్ర ప్రాంతం కలిసిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు కావడం మనందరికీ తెలిసిన విషయమే. ఎన్నో ఒప్పందాలు, ఎన్నో షరతులతో కూడిన కలయిక అది.

గత అరవై ఏండ్లుగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమం అక్కడక్కడ లోలోన రగులుతూనే ఉంది. 1969లో తీవ్రమైన ఆందోళన జరిగింది. ఈ ఉద్యమంలో దాదాపు 369 మంది విద్యార్థులు తుపాకీ గుళ్ళకు బలయ్యారు.

విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, నేతన్నలు, దళితులు, మహిళలు ఇలా అన్ని వర్గాలు, అన్ని కుల సంఘాలు తెలంగాణ ఉద్యమంలో తమవంతు పాత్ర పోషించాయి.

ఉద్యమ ప్రభావమో, ప్రజల తీవ్ర ఆకాంక్షనో, లేక కాంగ్రెస్ వారి రాజకీయ వ్యూహమో ఎలాగైతేనేం తెలంగాణ ప్రకటన జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.

టీవీల్లో, బహిరగ సభల్లో, శాసన సభలో ఇరుప్రాంతాల నాయకులు ఎంతగా రెచ్చిపోయినా ఇరుప్రాంతాల ప్రజల మధ్య మాత్రం ఎలాంటి పొరపొచ్చాలు చెలరేగలేదు. ఇది తెలుగు ప్రజల విజయంగా భావించవచ్చు.

ఎందుకంటే, మనం ఇక్కడ అంటే ముంబయి, భీవండి లాంటి ప్రాంతాలతో సహా మొత్తం మహారాష్ట్రలో తెలుగు ప్రజలమంతా ఒకటే గుర్తింపుతో ఇంతకాలం మనుగడ సాగించాం. తెలుగు ప్రజలు అనే ముద్రనే మనపై ఉంది. అంతే తప్ప, రాయలసీమ తెలుగువారు, ఆంధ్ర తెలుగువారు, తెలంగాణ తెలుగువారు అనే ప్రత్యేక గుర్తింపు మనకు ఇక్కడ లేదు.

మరి తెలంగాణ ఉద్యమ ప్రభావం మన ముంబయిపై కూడా పడుతుందా..?

మనం ఇక్కడ కూడా విడిపోతామా..? అనే సందేహాలు చాలా మందిలో అప్పుడే వచ్చాయి. ఏం జరుగుతుందో అని సందేహాలు మొలకెత్తాయి. సంస్థల పరంగా, సంఘాల పరంగా, ఆత్మీయ అనుబంధాల పరంగా, పరిచయాల పరంగా, కొన్ని బంధుత్వాల పరంగా ఇక్కడ ఇరుప్రాంతాల తెలుగువాళ్ళం కలిసిమెలిసి ఉన్నాం. రెండు ప్రాంతాల తెలుగువాళ్ళం మూడవ ప్రాంతమైన మహారాష్ట్రలో కలిసి ఉండడం అన్నది విశేషమేకదా...!

నిజానికి మనం ఏ రాష్ట్రానికి చెందినవారం..? అన్ని ప్రశ్నించుకుంటే కొంచం గందరగోళంగా అనిపిస్తుంది. ఇక్కడ ఉన్న తెలుగువారిలో కొందరి మూలాలు ఆంధ్రకు, మరి కొందరి మూలాలు తెలంగాణాకు చెంది ఉండవచ్చు. మన మన ప్రాంతాలపై మనకు అభిమానం ఉండొచ్చు. ఉండాలి కూడా..

రెండు రాష్ట్రాలు ఏర్పడిన నేపథ్యంలో ఇక్కడ మనం రెండు తెలుగు రాష్ట్రాల వారిగానే చెప్పుకోవాల్సి ఉంటుంది. ఇందులో సందేహం ఉండాల్సిన అవసరం లేదు. అయితే నిజానికి మనం ఏ రాష్ట్రానికి చెందిన వారం అనే ప్రశ్నకు ఒక్కటే జవాబు ఉంటుంది.

నిర్మొహమాటంటా చెప్పుకోవాలంటే మనం మహారాష్ట్ర తెలుగువారం. తెలుగు ముంబైకర్‌లం.

ఆ రెండు రాష్ట్రాల విభజన ఇక్కడ మన మీద పడాల్సిన అవసరం లేదు. ఇక్కడ ఇంతకు మునుపు ఎలా ఐక్యంగా ఉన్నామో అలాగే ఉండాల్సిన అవసరం ఉంది. మన రెండు రాష్ట్రాల ప్రభుత్వాలే ఇప్పుడు ప్రజల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాన్ని మానుకున్నప్పుడు ఇక్కడ మనం ఆంధ్ర, తెలంగాణ ప్రజలుగా పోరాడాల్సిన అవసరం లేదు.

ఎలాగూ విడిపోయాం కాబట్టి మన మన పండుగల్ని కూడా మనదైన శైలిలో నిర్వహించుకుందాం. ఉదాహరణకు

ఆంధ్రప్రాంతానికి చెందిన అట్లతద్దిని ఆంధ్రప్రాంతం వాళ్ళు నిర్వహించుకుంటే, తెలంగాణ వారు బతుకమ్మను నిర్వహించుకోవచ్చు. రెండు రాష్ట్రాలకు దూరంగా ఉన్నాం కాబట్టి, మనం మూడో రాష్ట్రానికి చెందిన తెలుగువారం కాబట్టి నాదో సూచన. ఈనాటి అంశం కూడా అదే.. అదేమంటే.. మనం ఆంధ్ర, తెలంగాణ అనే రెండు దేహాలతో ఉన్నప్పటికీ ఇక్కడ ఈ మూడో రాష్ట్రంలో తెలుగు అనే ఒకే ఒక షర్టు వేసుకున్నాం. అందుకే వేర్వేరు ఆచార వ్యవహారాలు ఉన్నప్పటికీ మనం ఇక్కడ ఐక్యంగా ఉంటున్నామని నిరూపించుకునేందుకు మన పండగల్ని, పబ్బాల్ని కలిసి చేసుకుంటే ఇంకా బాగుంటుంది.

అన్ని సంస్థల్లో బతుకమ్మల్ని, అట్లతద్దిలాంటి ఆంధ్రప్రాంత పండుగల్ని కలిసి చేసుకోవాలి. గతంలో మనం ఒక రాష్ట్రంగా ఉన్నప్పుడు కొన్ని పండుగలకు ప్రాధాన్యత ఇవ్వలేకపోయాం. కానీ రెండు రాష్ట్రాలు ఏర్పడ్డ నేపథ్యంలో కొన్ని పండుగలు, కొన్ని ప్రతీకలు కొత్తగా వచ్చి చేరాయి. మరి మనం ఇక్కడ ఒక్కటిగా ఉంటున్నప్పుడు, మనమంతా తెలుగు ప్రజలమే అని గర్వంగా చెప్పుకోవాలంటే ఆ కొత్త పండుగల్ని ప్రతీకల్ని అన్ని సంఘాలు స్వీకరించాల్సి ఉంటుంది.

నేను ఇక్కడ ఒక్కటే చెప్పదల్చుకున్నాను. తెలుగు రాష్ట్రాలకు చెందిన రాజకీయ నాయకుల ప్రసంగాల్ని టీవీల్లోనే, పేపర్లలోనే చదివి ఉద్రేకానికి లోను కావద్దు. మనం మహారాష్ట్రవాసులం. ఇది స్థూలంగా వాస్తవమైన వాస్తవం. ఇది ఇరుప్రాంతాల వారికి వర్తిస్తుంది.




ఇంకాస్త వివరంగా చెప్పాలనుకుంటే, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పుడు కొన్ని కొత్త అంశాలు అమలులోకి వస్తాయి. వాటిని ఆంధ్రప్రాంత ప్రజలు సహృదయతతో అర్థం చేసుకోవాలి. తెలంగాణ ప్రజలు కూడా ఎట్లాగూ ప్రత్యేక రాష్ట్రం వచ్చింది కదా అని, తెలంగాణ ప్రజల జనాభా ఇక్కడ ఎక్కువగా ఉందని ఆంధ్రప్రాంత సోదరుల్ని అవమానపరిచే విధంగా ప్రవర్తించకూడదు. మనం మహారాష్ట్రలో ఉన్నాం. ఇక్కడ తెలుగువారిగా మన ఐక్యత తప్పనిసరి. విడిపోయి విభేదాలు పెంచుకుంటే ఇతర రాష్ట్రాల ప్రజల ముందు చులకనై పోతాం. ఇది అందరూ గుర్తుపెట్టుకోవాలని మనవి.

చివరగా, ముంబైలోనే కాదు, ప్రపంచంలో ఏ ప్రాంతానికి వెళ్ళినా 'చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా..' అనే నినాదాన్ని పలికేందుకు ఎలాంటి సందేహం లేని తీరుగా మనం ప్రవర్తించాల్సిన అవసరం ఉంది. తెలుగువాడు తెలుగు వాడిగానే ఈ మూడో రాష్ట్రంలో ఉండాలి కానీ, ఆంధ్ర తెలుగోడు, తెలంగాణ తెలుగోడు అనే పరిస్థితి తెచ్చుకోకూడదు.

మనమంతా ఒక్కటి.. ఒక్కటిగానే ఉండాలని కోరుకుంటూ, ఈ అవకాశాన్ని ఇచ్చిన నిర్వాహకులకు ధన్యవాదములు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

❋❋❋

## ఒక మనవి

ఆంధ్రమహాసభ సభ్యులందరికీ సరికొత్తగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని సంకల్పించాం. కావున సభ్యులందరు ఈ క్రింద ఇచ్చిన కూపన్‌లో తమ వివరాలన్నీ స్పష్టంగా ఇంగ్లీష్ భాష లో పెద్ద అక్షరాల్లో పూర్తి చేసి పంపించాలనీ మనవి. వీలైతే ఇదే కూపన్‌ను కట్ చేసి, లేకుంటే ఈ వివరాలన్నీ తెల్లకాగితంపై వివ రంగా రాసి మహాసభ కార్యాలయానికి అందచేయాలనీ మనవి.

పేరు:------------------------------

పుట్టిన తేది:--------రక్తపు గ్రూపు:------------

చిరునామా:--------------------------

ఫోన్ / సెల్‌నం:------------------------

మెయిల్:---------------------------

పీజీ/ ఎల్‌జీ/ ఎల్ఎల్ క్రమసంఖ్య-----

**తాజా ఫోటో ఒకటి జతచేయగలరు.**

**సందర్భం** తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా గుండారి శ్రీనివాస్ గారి పత్ర సమర్పణ



# విద్య, వైద్య, సామాజిక రంగాల్లో తెలుగువారి సమస్యలు

**వేదికనలంకరించిన పెద్దలు, అట్లాగే సభాసీనులైన సోదర సోదరీమణులందరికీ రాఖీపౌర్ణమి మరియు తెలుగు భాషాదినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు.. నమస్కారాలు..**

ఈ నాడు ఎన్నీల ముచ్చట్లతో పాటు తెలుగు భాషాదినోత్సవ సందర్భంగా కొన్ని అంశాలపై పత్ర సమర్పణ కోరడం ఎంతో ముదావహం. ఈ కార్యక్రమ నిర్వాహకులకు నేను అభినందనలు తెలుపుకుంటున్నా ను. ఈనాటి ఈ కార్యక్రమంలో విద్య, వైద్య సామాజిక రంగాల్లో తెలుగువారి సమస్యలు అనే అంశంపై నన్ను వక్తగా ఆహ్వానించారు. అందుకు ధన్యవాదములు.

విద్య, వైద్య, సామాజిక రంగాల్లో మనం ముందుగా విద్య గురించి మాట్లాడుకుందాం. విద్య ఒక్క తెలుగువారి సమస్య మాత్రమే కాదు. అంతర్జాతీయంగా విద్య ఇప్పుడు ఒక మార్కెట్ వస్తువైంది. రాజ్యాంగపరంగా విద్యను పౌరహక్కుగా గుర్తించినప్పటి కీ అది సామాన్యజనానికి అందుబాటులో లేకుండా పోతోంది. ప్రభుత్వ పాఠశాలలు మూతబడుతుంటే ప్రైవేట్ విద్యాసంస్థలు మూడు పువ్వులు ఆరుకాయలుగా విస్తరిస్తున్నాయి. సామాన్యుడి విద్యను కొనుక్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇది ఇలా వుంటే ముంబయి లాంటి నగరాల్లో తెలుగువారి పరిస్థితి మరింతా ఘోరంగా తయారైంది. తెలుగు స్కూల్లు క్రమంగా తగ్గిపోతున్నాయి. ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యార్థుల సంఖ్య కూడా తగ్గుతోంది. పర రాష్ట్రాల ప్రజల కోసం ప్రభుత్వ విద్యావిధానంలో ఉన్న లోపాలే మన పాలిట శాపాలుగా మారుతున్నాయి.

తెలుగు విద్యార్థులు ఎదుర్కొంటున్న మరో సమస్య లోకల్ – నాన్ లోకల్. వలస వచ్చిన మన తెలుగు వారి పిల్లలు ఏదో ఒక సందర్భంలో మన రాష్ట్రాలకు వెళ్ళి చదువుకోవాలంటే ఈ లోకల్ నాన్ లోకల్ సమస్య మనముందు భూతంలా నిలబడుతోంది. మన పిల్లలు ఎటూ కాకుండా పోయే పరిస్థితులు ఏర్పడు తున్నాయి. ఇక్కడ చదవాలంటే సీటు దొరకదు. దొరికి నా ఫీజుల భారం భరించలేనంతగా ఉంటుంది. పోనీ, మన రాష్ట్రంలో చదువుకుందామంటే లోకల్ నాన్ లోకల్ అంటూ చంపేస్తారు. ఇలాంటి సమస్యలెన్నో మన ముందున్నాయి. ఇందుకోసం ఒక సమగ్రమైన విధానా న్ని రూపొందించేందుకు ప్రముఖులు ముందుకు రావా లి. ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా మన తెలుగు వ్యక్తి ఉన్నారు. ఈ సమయంలో మన ప్రముఖులు తమతమ అహాలను పక్కనపెట్టి ఒక్కత్రాటిపైకి వస్తే మన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభించవచ్చు.

ఇకపోతే వైద్య సమస్యల గురించి మాట్లాడమ న్నారు. వైద్య సమస్య కూడా యూనివర్శల్ ఇష్యూ.. వైద్యానికి భాష, ప్రాంత, మతం లాంటి పట్టింపులు ఉండవు. ముంబైలాంటి మహానగరానికి మన తెలుగువారు లక్షల సంఖ్యలో వలస వచ్చారు. ఇప్పటికీ వస్తున్నారు. వీరిలో ముఖ్యంగా భవన నిర్మాణ రంగంలో ఉన్నవారిని చెప్పుకోవాలి. అసంఘటిత కార్మికులు కాబట్టి వీరిని ఎవరూ ఎక్కువగా పట్టించుకోరు. ఇందులో ఇంకా ముఖ్యంగా చెప్పాలంటే పాలమూరు కూలీల గురించి ఇక్కడ మనం చెప్పుకోవాలి.

దుర్భరమైన పరిస్థితుల మూలంగా ముంబైకి వచ్చి రోడ్ల, భవనాల నిర్మాణంలో రాత్రింబవళ్ళు కష్టించి అక్కడే ఫుట్‌పాత్‌పైనో లేకుంటే పనిచేసే సైటు వద్దో గుడిసెలో ఉండే వీరికి అనారోగ్యాలు కూడా ఎక్కువే. కానీ చాలీ చాలని సంపాదనతో ముంబైలాంటి ప్రాంతం లో వైద్యం చేయించుకోవాలంటే తలకు మించిన భారమే.

నిజానికి ప్రభుత్వం తరఫున వీరికి ఆరోగ్య కార్డులు లాంటివి... గుర్తింపు కార్డు లాంటివి ఇప్పించా ల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం ముంబైలో ఎక్కడ చూసినా ఎన్నో భారీ కార్యక్రమాలు జరుగుతున్నా యి. ఈ అంశాన్ని కూడా వారి ఎజెండాలో పెట్టుకొని పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది. అంతేగాక, భవన నిర్మాణంలో పనిచేస్తున్న కార్మికుడు ఎవరైన ప్రమాదవశాత్తూ పైనుండి పడి చనిపోయినా పట్టించు కునే నాథుడు ఉండడు. ఎవరో కొందరు వారి వారి పరి ధుల్లో

సేవలందిస్తున్నప్పటికీ అవి చాలవు. ఒక సమగ్ర మైన విధానం ఉండాలి. అలాంటి విధానాన్ని రూపొం దించేందుకు తెలుగు ప్రముఖులు ముందుకు రావాలి.

ఇకపోతే, సామాజిక రంగంలో తెలుగు వారు ఎదుర్కొంటున్న సమస్యలు.

దీని గురించి ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరికి తెలుసు. మన తెలుగు సమాజంలో సంస్థలు, సంఘాలు ఎక్కువ కావడం వల్ల సమస్యలు కూడా ఎక్కువవుతున్నాయని పిస్తోంది. మనకు సంఘాలు, నాయకులు ఎక్కువ కావడం వల్ల సమస్యలు పక్కదారి పడుతున్నాయి. వేర్వేరు సంఘాలు ఉండడం తప్పు కాదు. కానీ ఆ సంఘాలు సమాజాన్ని విడదీయడమే తప్పు.

ఎవరి కోసం వివిధ సంఘాలు, సంస్థలు ఏర్పాటు చేస్తున్నారు..? వారికి అవి సరైన న్యాయం చేస్తున్నాయా...? అని ప్రశ్నించుకుంటే సమాధానం నిరాశనే మిగుల్చుతుంది. లక్షలు ఖర్చుపెట్టి భారీ కార్యక్రమాలు చేయడంలో తప్పులేదు కానీ అందుకు లక్ష్యాలు ఏమిటో చెప్పాల్సిన బాధ్యత ఆయా సంఘాలకు ఉండాలి. ప్రజల పట్ల జవాబుదారీ ఉండాలి. ప్రజల కోసం అని చెప్పుకుంటాం కానీ నిజంగా ఇన్ని సంఘాలు, ఇన్ని కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఏం ఒరుగుతోంది అని కూడా ప్రశ్నించుకోవాలి. ఒక కార్యక్రమం నిర్వహించడం, నాయకులతోనో, సెలబ్రిటీలతోనే ఫోటోలు దిగేందుకు పోటీ పడడం, ఈ మధ్యకాలం ప్రాచుర్యం పొందిన సోషల్ మీడియాలో తమను తాము ప్రమోట్ చేసుకోవడం వల్ల జరిగే ప్రయోజనం ఏమిటో నాకైతే అర్థం కాదు.

మనం నిజాయితీగా సామాజిక అంశం పట్ల ఉద్యమించాలనుకుంటే మీడియానే మన వెంటపడుతుం ది. మీడియా వెంట మనం పడాల్సిన అవసరం ఉండదు. మనలో చిత్తశుద్ధి లోపిస్తే మనల్ని మనం ప్రమోట్ చేసుకునే తత్వం బలపడుతుంది. దానివల్ల మనల్ని పదిమంది గుర్తుపడతారేమో కానీ ప్రజలకు ఒరిగేది ఏమీ ఉండదు.

మన తెలుగు మహిళలకు కూడా మనం తగినంత ప్రాధాన్యత ఇవ్వడం లేదనుకుంటున్నాను. వేరే రాష్ట్రాల మహిళలు సామాజిక రంగంలో ఎంతో ముందంజలో ఉంటే మన మహిళలు మాత్రం పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నారనిపిస్తోంది.

ఇందుకు కారణం ఒక్కటే.. మన తెలుగు ప్రముఖుల్లో పేరుకున్న అంతర్గత విభేదాలు. ఒకరిపై ఒకరికి అవిశ్వాసాలు. ఒకరంటే ఒకరికి గిట్టని వైనాలు. అహాల పోటీల్లో తెలుగు యువతరం, మహిళలు నలిగిపోతున్నారు. వారికోసం అనువైన కార్యక్రమాలు రూపొందించడంలో మనం విఫలమవుతున్నాం.

సామాజిక రంగంలో తెలుగు వారు ఎంతో ముందంజ వేయాల్సి ఉంది. కేవలం సంఘాలు స్థాపించుకున్నంత మాత్రానా, తెలుగు పేపర్లలో సొంత పేర్లు వచ్చినంత మాత్రాన తెలుగువారు గొప్పగా వెలుగుతున్నారనీ చెప్పలేం. అందుకోసం చాలా తీవ్రమైన కృషి చేయాలి. ప్రముఖులు ముందుకు వచ్చి ఒక ప్రత్యేకమైన ఎజెండాను ఏర్పాటు చేసుకోవాలి. అప్పుడే ముంబై సమాజంలో మన తెలుగువారికి తగిన గుర్తింపు, గౌరవం లభిస్తాయి.

ఏది ఏమైనా ముంబయి లోని తెలుగువారు విద్య, వైద్య, సామాజిక రంగాల్లో ఎలాంటి సమస్యలులేని స్థాయికి ఎదగాలనీ కోరుకుంటూ, ఈ చర్చాగోష్ఠిలో నాకు అవకాశం ఇచ్చినందుకు అందరికీ ధన్యవాదములు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

❀❀❀

## ఇదేమి రాజ్యం

- వడ్డేపల్లి అనూష
సెల్: 09011 2 59932

ఓ స్వాతంత్ర్యమా..!
నువ్వొచ్చి ఏడు దశాబ్దాలు కావొస్తుంది
అయినా ఏమున్నది గర్వకారణం
అలనాటి పరపీడనం
నేటికి కొనసాగుతోంది
అనాటి దౌర్జన్యం
ఈనాటికి బుసలు కొడుతున్నది
రోజురోజుకి పేదరికం
పెరిగిపెద్దదౌతున్నది..
ఆస్తిపరులు, అంతస్తులు
ఆకాశం తాకుతున్నై..
కష్టం చేసేవాళ్లు నిత్యం చస్తున్నారు
నిరుద్యోగులు నిరాశలో
ఉరికొయ్యలు అవుతున్నరు...
చిన్న చిన్న దొంగలకు
పెద్ద పెద్ద శిక్షలు..
దేశాన్ని దోచుకుంటే
నాయకులు .. మంత్రులు..
ఏమౌతుందీ దేశం..?
ఎటు పోతుందీ సమాజం..?
అమాయకులు బలవుతుంటే
కడుపు కోత మిగులుతుంది..
నీళ్ళంటే కరువే కానీ
కన్నీళ్లు మాత్రం మిగులుతున్నై...!

❀❀❀

# orange
## Tours & Travels







## శుభాకాంక్షలు

**మా సంస్థ 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి టికెట్టుపై ప్రత్యేక తగ్గింపు చేయడం జరిగింది.**

Advt

**నాన్ ఏసీ : 660/-** (పుష్ బ్యాక్ సీట్స్ మరియు ఏయిర్ సస్పెన్షన్)

**ఏసీ : 770/-** (పుష్ బ్యాక్ అండ్ బకెట్ సీట్స్ విత్ ఎయిర్ సస్పెన్షన్)

**స్లీపర్ : 990/-** (సెపరేట్ క్యాబిన్స్ విత్ ఎల్‌సీడీ)

- ప్రతి ఒక్కరి దగ్గర ఆన్‌లైన్ టికెట్ లేదా బుకింగ్ ఎస్సెమ్మెస్ ఉండవలెను
- ఈ రేట్లు 20.8.2015 నుండి అమలులోకి వచ్చాయి.

పైన తెలుపబడిన టికెట్ రేట్లు లక్షెట్టిపేట నుండి ముంబయి మరియు ముంబయి నుండి లక్షెట్టిపేట వరకు ఇదే రేటుకు బుక్ చేసుకోవచ్చు. ఈ టికెట్‌లు ఆన్‌లైన్ ద్వారా కూడా బుక్ చేసుకునే సదుపాయం కలదు.

**వివరాలకు మరియు బుకింగ్ కోసం...**
**098690 07939**
**098929 98879**
**090298 55115**




**మత్తి జనార్ధన్**

**సంప్రదించండి..! బుక్ చేసుకోండి...!**
**సౌకర్యవంతంగా, సురక్షితంగా ప్రయాణం చేయండి..!**

- సంగెవేని రవీంద్ర, సెల్ నం: 099871 45310

# మహారాష్ట్రలో తెలుగు సాహితీ వికాసం



**అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌కు, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి అవినాభావ సంబంధం ఉన్న అత్యంత ఆత్మీయ రాష్ట్రం మహారాష్ట్ర. మహారాష్ట్ర సాహితీ సంస్కృతులకు, తెలుగునేలకు మధ్య అనేక స్వామ్యాలున్నాయి. మూడు వందల సంవత్సరాల క్రితమే తెలంగాణా నుండి మహారాష్ట్రకు వలసలు మొదలయ్యాయని వెల్లడించే ఆధారాలున్నాయి. వలస వచ్చినప్పటికీ తెలుగు సాహిత్యాన్ని మరిచిపోకుండా, పైగా ఈ పరాయి రాష్ట్రంలో కూడా తెలుగు సాహితీదీపాల్ని ఆరిపోకుండా కాపాడుతున్న వారెందరో ఉన్నారు. వారిలో కొందరిని ఇక్కడ అభినందించుకుందాం..**

మహారాష్ట్ర స్థాయిలో 20వ శతాబ్దానికి చెందిన తొలి తెలుగు గ్రంథకర్తగా **ద్యావరిశెట్టి వెంకటేశ్వర్‌**ను చెప్పుకుంటారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, అధికార భాషాసంఘం వారు ద్యావరిశెట్టి వెంకటేశ్వర్ తెలుగు భాషకు చేసిన సేవల్ని పురస్కరించుకొని అధికారికంగా సత్కరించారు. తెలుగు నేలతో ఎలాంటి సంబంధం లేకుండా ఇక్కడే ముంబయిలో పుట్టి పెరిగిన ద్యావరిశెట్టి వేంకటేశ్వర్ పట్టుదలతో తెలుగు నేర్చుకొని 1952, 53 ల్లోనే చందోబద్ధమైన శతకాల్ని రచించారు.

1945లో ఉద్యోగరీత్యా ముంబయికి వచ్చిన **సోమంచి యజ్ఞన్న శాస్త్రి** అంచెలంచెలుగా ఎదిగి మున్సిపల్ కమీషనర్‌గా పదోన్నతి పొందారు. ఈయనకు తెలుగు సాహిత్యం పట్ల, భాష పట్ల ఎంతో మక్కువ. తెలుగువారంటే విపరీతమైన అభిమానం ఉండేది. ముంబయి తెలుగు వారిలో సాహిత్యాభిమానాన్ని పెంచేందుకు తెలుగుసంస్థల సహకారంతో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించేవారు. బహు గ్రంథకర్త.. సామాజిక, హాస్య అంశాలపై ఎన్నో పుస్తకాలు రచించి మహారాష్ట్రలో తెలుగు సాహిత్యపునాదుల్ని బలోపేతం చేశారు. తనకున్న అధికార పరిధిలో ఎన్నో తెలుగు సంస్థలకు స్థలాలు కెటాయించారు. అందుకే ఇప్పటికీ కూడా ముంబయి తెలుగువారు యజ్ఞన్న శాస్త్రిని **'ఆత్మబంధువు'**గా చెప్పుకుంటారు.

షోలాపూర్‌కు చెందిన **బొల్లి లక్ష్మీనారాయణ** ప్రస్తావన లేకుండా మహారాష్ట్ర తెలుగు సాహితీ చరిత్ర పరిపూర్ణం కాలేదు. చేనేత సామాజిక వర్గానికి చెందిన లక్ష్మీనారాయణ 17 పుస్తకాలు రచించి, తెలుగు, మరాఠీ భాషల అనుసంధానకర్తగా వ్యవహరిస్తున్నారు. ఈయన రాసిన 5 పుస్తకాల్ని కేంద్ర సాహిత్య అకాడెమీ ప్రచురించింది. లక్ష్మీనారాయణ రచనలు మహారాష్ట్రలోని 8 విశ్వవిద్యాలయాల్లో పాఠ్యాంశాలుగా ఉన్నాయి. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లక్ష్మీనారాయణకు **గౌరవ డాక్టరేట్ ప్రదానం** చేసింది. లక్ష్మీనారాయణ రచన **'తెలుగు పూలాంచా మరాఠీ సుగంధ్'** లో తెలుగు మరాఠీ సాహిత్య స్వామ్యాలను అద్భుతంగా విశ్లేషించారు. **'ఏక్ శాల్యాని'** స్వగత కథనంలో మధ్య తరగతి సృజనాకారుడు పడే తపన, సంఘర్షణను ఎంతో చక్కగా అక్షరబద్ధం చేశారు. వేగవంతమైన ఆధునిక సమాజంలో సాధారణ ప్రజల వేదన లక్ష్మీనారాయణ రచనల్లో కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తుంది.

దాదాపు 20 నవలలు, కథా సంపుటాలు వెలువరించిన **తురగా జయశ్యామల** ముంబయి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. ఈమె రాసిన కొన్ని నవలలు సినిమాలకు ఆధారంగా నిలిచాయి. ఎన్నో అవార్డులు రివార్డులు అందుకున్నారు. జయశ్యామల రచనల్లో ప్రజాజీవితంలోని నిత్యపోరాటాలు, వ్యవస్థలోని అవస్థలు, వాటి పరిష్కారానికై జరిగిన ఉద్యమాల ప్రభావం ఎక్కువగా కనిపించక పోయినప్పటికీ, నేటి వేగవంతమైన జీవితంలో పొగొట్టుకుంటున్న మానవ సంబంధాల గురించి అద్భుతంగా రాశారు. నిజానికి నేడు సమాజంలో అన్నింటికంటే అమూల్యమైనవేమైనా ఉంటే అవి మానవసంబంధాలే. అలాంటి సంబంధాల గురించి, ఆ సంబంధాలలోని మాధుర్యం గురించి జయశ్యామల గారు తమ రచనల్లో హృద్యంగా అక్షరీకరించారు. పరాయి రాష్ట్రంలో ఉంటూ సాహితీకృషి చేయడం అభినందనీయమే కాకుండా ముంబయి తెలుగువారికి గర్వకారణం కూడా...!



మిల్లు కార్మికుల కుటుంబ నేపథ్యం నుండి వచ్చిన **అంబల్ల జనార్ధన్** తన 43వ యేట కథాప్రపంచంలోకి ప్రవేశించారు. ఈయన రాసిన **అంబల్ల జనార్ధన్ కథలు, బొంబాయి కథలు** తెలుగు పాఠకులకు ముంబయి మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి జీవితాలను పరిచయం చేశాయి. ఈయన కథల్లో జీవన సంఘర్షణలు ఎక్కువగా కనిపిస్తాయి. ఈయన రచనలు కొన్ని ఇతర భాషల్లోకి కూడ అనువాదమయ్యాయి. ముంబయి తెలుగు కథా ప్రపంచంలో అంబల్ల జనార్ధన్‌కు ఒక ప్రత్యేక స్థానం ఉంది.

ముంబయి తెలుగు రచయితలు మొదట్నుండి కూడా వ్యాసాలు, చరిత్రలు, కథలు, నవలల పట్ల మాత్రమే ఆసక్తి చూపించారు కానీ కవిత్వాన్ని అంతగా పట్టించుకోలేదు.

2005లో **సంగెవేని రవీంద్ర** రచించిన **'అన్వేషణ'** కవితా సంపుటి ఆవిష్కరణానంతరం ముంబయిలో తెలుగు కవిత్వం పట్ల ఆసక్తి పెరిగింది. సంగెవేని రవీంద్ర ఇప్పటి వరకు 12 పుస్తకాలు వెలువరించారు.

ఇందులో **నాయకురాలు నాగమ్మ, జగిత్యాల జైత్రయాత్ర, తెలంగాణ గడీలు** కేవీ నరేందర్‌తో కలిసి వెలువరించారు. **అన్వేషణ, లోలోన, ఒకానొక సందిగ్ధంలో, ఆమె కోసం అనే కవితా సంపుటాలు, వర్లీ నానీల సంపుటి, సామాన్యుడి సణుగుడు, శూన్యం నుండి** అనే వ్యాససంపుటాలు ఈ జాబితాలో ఉన్నాయి. **అమ్చీ ముంబయి** అనే చరిత్ర పరిశోధన గ్రంథం ఇంగ్లీష్ అనువాదం కూడా వెలువరించాడు. రవీంద్ర రచనల్లో వలస వేదనలతో పాటు పలు సామాజిక అంశాలు, రాజకీయ కోణాలు కూడా ఉంటాయి. శ్రామిక వర్గాని కి చెందిన రవీంద్ర తన మట్టిని మరిచిపోలేదని, సామాన్యుడే

# నోస్టాల్జియా

- సంగెవేని రవీంద్ర.
సెల్: 09987145310

సాహితీ దర్పణం

కన్నీళ్ళెందుకో
సమ్మె చేస్తున్నాయి...

జ్ఞాపకాల పునాదుల్ని తవ్వుతుంటే
నేనో పురాతత్వ శ్రామికున్ని...
స్మృతుల చెలిమలన్నీ ఎండిపోయాక
నేనో
ఎండమావుల ఎడారిని...

పొలాలు ... గాలులు... మట్టి పరిమళాలు
చెరువు స్నానాలు .. చిరు దొంగతనాలు
గోలీలాటలో గిల్లి కజ్జాలు
అప్పుడవే ప్రపంచ యుద్ధాలు
జడ కుచ్చుల్లో ఇరుక్కున్న
పసి ప్రేమల ఆకర్షణలు...
గతమంతా తీపి గాయాల
తరగని గనులు...

ఇప్పుడు,
ఏకాంత చీకటి గుహల్లో
నిన్నటి పాదముద్రల్ని
తడుముకుంటున్నప్పుడు
నేనో విషాద కవిత్వాన్ని...

బతుకు బాటలో ... వేటలో..
పొందిన వాటికన్నా
పోగొట్టుకున్నవే ఎక్కువ...

కడుపు నిండా ఏడ్వాలనుంది
కానీ,
కన్నీళ్ళు కూడా సమ్మె చేస్తున్నాయి..!

❁❁❁

రవీంద్ర కవితా వస్తువనీ పలు సమీక్షకులు కితాబునిచ్చారు.

పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియాలో వ్యాపిస్తున్న తెలుగు భాష ప్రభావం వల్ల ముంబయిలో కవిత్వం పట్ల సాహిత్యం పట్ల అభిరుచి పెరుగుతోంది. ఎందరో రచయిత లు, కవులు వెలుగులోకి వస్తున్నారు. ముఖ్యంగా **మచ్చ ప్రభాకర్** ఇప్పటివరకు ఏడు పుస్తకాలు వివిధాంశాలపై వెలువరించారు. అభ్యుదయం ఆయన రచనల్లో కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది.

**నడిమెట్ల యెల్లప్ప** మూడు కవితా సంపుటాలు వెలువరించారు. **యెల్ది సుదర్శన్ పద్మశాలి** కూడా కవితా సంపుటాలతో పాటు ఈ మధ్యే ఒక కథా సంపుటి కూడా వెలువరించాడు. దైనందిన జీవితాల్లో తీరికలేకుండా ఉండడం వల్లో ఏమో కానీ ఎల్లప్పలాంటి వాళ్ళు ప్రతిభ ఉండికూడా ఎక్కువగా రాయలేకపోవడం ముంబయి తెలుగు సాహిత్యాభిమానులకు కాస్త నిరాశ కలిగించే అంశమే.. ఏది ఏమైనా పరాయి ప్రాంతంలో తెలుగు వికాసానికి వారు చేస్తున్న కృషిని అభినందింపక తప్పదు.

తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానాలను సంపాదించుకున్న **'అనామకుడు..'** వారి సతీమణి **డా॥గాయత్రీదేవి** కూడా నిన్నామొన్నటి మరకు ముంబయివాసులే. దశాబ్దాల తరబడి ముంబైలో ఉండేవారు ఇటీవలే హైదరాబాద్‌కు తిరిగి వెళ్ళడం సాహిత్యాభిమానులకు తీరని లోటే అని చెప్పొచ్చు. వీరితో పాటే **జి.విజయలక్ష్మి** కూడా పలు పుస్తకాలు వెలువరించారు. ప్రాథమికంగా ఈమె పాటల రచయిత్రి. సినిమాలకు కూడా ఎన్నో పాటలు రాశారు. శ్రావ్యమైన గొంతుతో పాడే గాయని కూడా. గత సంవత్సరం **జీవి** గారి ఒక పుస్తకాన్ని సుద్దాల అశోకతేజ ముంబయిలో ఆవిష్కరించారు. ఉపాధ్యాయురాలైన **భమిడిపాటి కళ్యాణగౌరి,** భవన నిర్మాణరంగంలో ఉన్న **మార్గం రాజ్‌పాల్** గార్లు కూడా చెరొక కవితా సంపుటాలను వెలువరించారు.





ఇటీవలే **గాలి మురళీధర్** అనే యువకుడు **'తీరం వేటలో..'** అనే తన కవితాసంపుటితో ముంబయి తెలుగు కవితారంగేట్రం చేశారు. చాలా బలమైన కవిత్వాన్ని వినిపిస్తున్నారు.

ముంబయి సరిహద్దులోని భీవండి నగరం నుండి **వడిగొప్పుల శంకర్, బొడ్డు శంకర్, గండూరి లక్ష్మీనారాయణ** లాంటివారు ఉత్తమ పద్య కవిత్వాన్ని వెలువరిస్తున్నారు. ఛందోబద్ధమైన కవిత్వాన్ని పెంచి పోషిస్తున్నారు. ఎన్నో కావ్యాలు వెలువరించారు.

మరో ముఖ్యమైన కవి **అత్తిలి వెంకట అనంతరామ్** గురించి కూడా ఇక్కడ చెప్పుకోవాలి. మూడు దశాబ్దాలుగా డబ్బింగ్ రంగంలో తనకంటూ విశేషమైన స్థానాన్ని సంపాదించుకున్న అనంత్‌రామ్ తెలుగు పదాలతో సరిగమలు పలికించే సత్తా కలిగి ఉన్నారు. పుస్తకాలుగా ఇంకా తన కవిత్వాన్ని తీసుకురాక పోయినా, పలు కవిసమ్మేళనాల్లో తన కవితాత్మరంగాన్ని ఆవిష్కరించి అభినందనలు పొందారు. ఎందరో సాహితీ శిఖరాలతో ఆత్మీయ పరిచయాలున్న అనంతరామ్ త్వరలోనే తన తొలి కవితా సంపుటి తీసుకువచ్చే ప్రయత్నంలో ఉన్నారు.

ముంబయిలో ఏకంగా ఒక తెలుగు పక్షపత్రికను నడిపించడమే కాకుండా, తెలుగు ఆశుకవిగా పేరుపొంది, ఒక విధంగా ముంబయిలో కవిత్వానికి పెద్దపీట వేసిన **ఏ.మల్లికార్జునరెడ్డి** కూడా **'ఎగ్‌స్ట్రా ఇన్నింగ్స్'** అనే కవితా సంపుటి వెలువరించారు. ఆయన నోటి నుండి నయాగరా జలపాతంలా కవిత్వం ఉరకలు వేస్తుంది. అది ఆయన ప్రత్యేకత.

ఇటీవలే ఉగాది నాడు ఆంధ్రమహాసభ వారు 33 మంది కవుల రచనలతో **దర్పణం** అనే కవితా సంపుటిని ఆవిష్కరించారు. **గాలి మురళీధర్, గొంద్యాల రమేశ్,యుకే మేఘు,**



**నాగెళ్ళ దేవానంద్, గుండారి శ్రీనివాస్, అక్కినపెల్లి దుర్గేశ్, కావలి రాములు, కట్ట అశోక్, గుర్రం శ్రీనివాస్, అప్పారి సత్యనారాయణ, కట్టరాజు ఊషన్న, వడ్డేపల్లి అనూష, సుమాంజలి, గుర్రపు కిషన్, బండారు శేషాద్రి, చిలుక వినాయక్, కట్ట బ్రహ్మయ్య, డా॥ పాము మనోహర్, పి.భాతరలక్ష్మి, బైరి రామస్వామి** లాంటి వారు ఎంతో గొప్ప కవిత్వాన్ని సృజిస్తున్నారు.

ముంబయిలో ప్రస్తుతం తెలుగు వెలుగుల వాతావరణం నెలకొని ఉంది. ఎందరో కవులు తెరపైకి వస్తున్నారు. ఆంధ్రమహాసభ, తెలుగు కళాసమితి, తెలుగు సాహిత్య సమితి, అఖిల భారత తెలంగాణ రచయితల వేదిక లాంటి సంస్థలు నూతన రచయితల్ని ఎంతగానో ప్రోత్సహిస్తున్నాయి. మరెన్నో పుస్తకాలు ఆవిష్కరణ కోసం సిద్ధమవుతున్నాయి. ఆధునిక ముంబయి నిర్మాణం తెలుగువారి వల్లే జరిగిందని మరాఠీ చరిత్రకారులు ధృవీకరించి తెలుగువారికి అపూర్వ గౌరవాన్ని కల్పిస్తే, తెలుగు సాహితీవేత్తలు ముంబయిలో తెలుగు సాహిత్య పతాకాన్ని విజయవంతంగా ఎగరవేస్తున్నారు.

మహారాష్ట్రలో తెలుగువారి వలస వేదనల్ని, క్రియాశీలక పాత్రని, కార్పోరేటర్ కల్చర్ వల్ల చిన్నాభిన్న మవుతున్న తెలుగు కుటుంబాల మానసిక సంఘర్షణని, మసక బారుతున్న మానవ సంబంధాలని ఎత్తిచూపే పలు రచనలు రావాల్సిన అవసరం ఇంకా ఎంతో ఉంది అని చెప్పక తప్పదు.


(ఈ వ్యాసంలో చోటుచేసుకోని అంశాలు ఏవైన ఉంటే తెలిసినవారు మహాసభ కార్యాలయములో అందచేసినట్లయితే వచ్చే సంచికలో ప్రచురిస్తాం.)

❋❋❋

## సభ్యులకు మనవి

- మీ చిరునామాగానీ, ఫోన్ నంబర్‌గానీ మారితే వెంటనే మాకు రాసి పంపండి.
- దర్పణంలో ప్రచురణార్థం కవితలు, జోక్స్, వింతలు విశేషాలు, చిన్న చిన్న కథలు, వ్యాసాలు రాసి పంపండి. ప్రచురణకు అర్హమైన వాటిని అవసరం వస్తే చిన్నచిన్న మార్పులు చేసి ప్రచురిస్తాం.
- సభ్యులు ఏదైనా సామాజిక, సాంస్కృతిక, సాహితీ, క్రీడా, విద్యా లాంటి రంగాల్లో ఏదైన అవార్డులు, రివార్డులు పొందినట్లయతే మాకు తెలపండి. వీలైతే అందుకు సంబంధించిన ఫోటో కూడా పంపండి. ప్రచురిస్తాం.
- రచనలు తమ స్వంతమనీ హామీ పత్రం జతచేయండి.
- ప్రచురణ విషయంలో సంపాదక వర్గానిదే తుది నిర్ణయం. వాదోపవాదాలకు తావులేదు.
- పెళ్ళి రోజులు, పుట్టిన రోజుల గురించి ముందుగా తెలపండి..ఉచితంగా ప్రచురిస్తాం.
- సభ్యులకు చెందిన సంతాప వార్తలు కూడా ప్రచురిస్తాం.

***ఈ దర్పణం ఆంధ్రమహాసభ సభ్యుల మనోదర్పణానికి దర్పణం కావాలన్నదే మా ఆశయం.***



మహాసభ ముఖపత్రిక దర్పణంను ప్రతినెలా మీకు రెగ్యు లర్‌గా అందించేందుకు మేం కట్టుబడి ఉన్నాం. సమచారంతో పాటు విలువైన సాహిత్యాన్ని అందించే విధంగా దాన్ని తీర్చిదిద్దుతున్నాం. అయితే ఇది చాలా ఖరీదైన వ్యవహారం గనక, మీరు, మీ పరిచయ స్తులు దర్పణం కోసం ప్రకటనలు ఇవ్వాలనీ మనవి చేస్తున్నాం.

దీంతో మీకు తగిన గుర్తింపు లభించడమే కాకుండా, మహాసభకు మీ వంతు సేవలందించిన వారవుతారు. అంతేగాక, ప్రకటనల్ని ఇప్పించిన వారికి దర్పణంలో రాతపూర్వకంగా కృతజ్ఞతలు కూడా తెలుపుతామని మనవి చేస్తున్నాం.




సమస్త తెలుగు ప్రజలందరికీ

## వినాయక చవితి పర్వదిన

## శుభాకాంక్షలు

'ఈ పర్వదిన సందర్భంగా రాబోయే సంవత్సరమంతా
మీ ఇల్లు నిత్యకళ్యాణం పచ్చతోరణం వలె వెలగాలనీ,
ఆ ఏకదంతుని ఆశీస్సులు మీ ఇంట కురవాలనీ,
విఘ్నరహితంగా మీ జీవితాలు ఉన్నతోన్నతంగా సాగాలనీ కోరుకుంటూ,
ఆ విఘ్నేశ్వరుని ప్రార్థిస్తూ, మీ అందరికీ శుభాకాంక్షలు తెలుపుకుంటున్నాం..'

**పడిగెల గ్రామ పద్మశాలి సేవా సంఘం.**

అధ్యక్షులు
పడిగెల గ్రామ పద్మశాలి సేవా సంఘం.

పీఆర్వో:
పద్మశాలి సమాజ సుధారక మండలి

కార్యవర్గ సభ్యులు:
ఓం పద్మశాలి సేవా సంఘం (కేంద్రం)

తాలూకా కార్యదర్శి:
నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, వర్లీ



సురుకుట్ల సురేశ్,

ప్రధాన కార్యదర్శి
**యెలిగేటి తిరుపతి**

కోశాధికారి
**తాటికొండ రమేశ్**

Advt


A.V. NAGESWARA RAO
PRO - Shriram Chits (M) Ltd.
anr28@rediffmail.com
Mob.: 9029434560 / 9833434572
మీ విశ్వసనీయమైన ఆర్థిక
నేస్తం-నేటికీ, ఏనాటికీ!
శ్రీరామ్ చిట్స్
Shriram Chits
Empowering People Through Prosperity
• Chit Funds
• Deposits
• Life Insurance
• General Insurance
• Personal Loans
• S.M.E. Loans
• Loans Against property
• Gold Loan
• Loan For Gold Purchase
Shriram Chits (Maharashtra) Ltd.,
Advt.

# ఘాటు ప్రేమ

- నడిమెట్ల యెల్లప్ప (ఆనంద భారతి)
సెల్ : 098927 74021

మండుతున్న గోళం నా హృదయం
వెలుగుతుంది కేవలం నీకై ప్రతి ఉదయం
కావాలి ఈ దీనుడికి నీ దీవెనలు ప్రతి దినం
దీవించు నా దేవతవై కలకాలం
నీ దీవెనలే నాకు ఎనలేని బలం...
చూపుకు చిన్నదే కాబోలు నా హృదయం
నిన్నే పెన్నిధిగా ప్రేమిస్తుంది ప్రతి నిమిషం
నిన్ను తలవని రోజంటూ లేదు ఏనాడూ
నీవు లేకుంటే ఈ బ్రతుకంతా బావురు బావురు...

ప్రేమంటే పెను తుఫాను అని తెలియదు
నా ఈ అమాయక మనసుకు ముందు
ఇప్పుడు అర్థం అవుతుంది అన్నింటికి
నీవే ఒక అరుదైన మందు
అందుకే ఆరాధిస్తున్నాను ప్రతి నిమిషానికి
నిన్నే అన్నింటికి ముందు...

కాదన్నా నన్ను కాలదన్నినా
అంతా నీదే నా భారం
నా బ్రతుకుకు నీవే ఆధారం
ఈ జీవితమంతా నీకే అనుదానం...

అనుకున్నాను లవ్ అంటే మజా అని ఒకనాడు
అర్థమవుతోంది ఇది ఒక మనోవ్యాధి అని ఈనాడు
ఆనాడు ఈనాడు నా మనసులో
దాగుంది ఒక్కటే ప్రేమదాహం
అది కలకాలం నీకే అంకితం
నీవు కాదన్ననాడు ఈ బతుకే ఖతం...!!

❀❀❀

సాహితీ దర్పణం

# మహాప్రయాణం

- గొండ్యాల రమేశ్
సెల్ : 099874 52866

అదొక మహాప్రయాణం
చీకటిని తరిమేసి
వెలుగులు వెదజల్లాలని
సాగుతున్న ప్రయాణం...

దోపిడి, పీడన, ఆకలి లేని
సమాజ నిర్మాణం కోసం
తపన పడుతూ, తనువులు చాలిస్తున్న
మహాప్రయాణం..

తొక్కబడిన మనిషిని
తట్టిలేపుతు కట్టిన
గడి కోటల పొగరు దించుతూ
విష సర్పాలను వధిస్తూ
కొండ కోనల్ని జయిస్తున్న
దండు చీమల ప్రయాణం...

కంటికి దూరమైనా
కాలితో దగ్గరైతం..
పేగు బంధం తల్లడిల్లినా
ఆకలిని అణుచుకోనైనా
ఎగిసిపడుతున్న ప్రవాహంలా
ముందుకు సాగుతున్న ప్రయాణం...

కఠినమైన తొవ్వలో
శరీరాలు కాలినా
అధర్మయుద్ధంలో అసువులు బాసినా
మిణుగురు పురుగు వెలుతురులో
గమ్యాన్ని చేరే ప్రయాణం..
ఇది మహా ప్రయాణం...!!

❀❀❀

Estd. 1928

# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

# The Bombay Andhra Mahasabha & Gymkhana

10/C, Lakhamsi Napoo Road, Dadar(E), Mumbai - 400 014. Phones : 24144377 / 24144388; Fax : 022-24119832

E-mail : mahasabha@gmail.com, Website: www.bamsg.org




## తేది 11-09-2015, శుక్రవారం, ఉదయం 9.00 గంటలకు

ఆంధ్రమహాసభ మహిళా శాఖ ఆధ్వర్యంలో తేది 11.09.2015 శ్రావణ శుక్రవారం ఉదయం 9.00 గంటలకు ప్రతి సంవత్సరము వలె ఈ సంవత్సరము కూడా **"వరలక్ష్మీ వ్రతం"** వేడుకలు జరుపబడును.

ఈ సందర్భముగా లలితా సహస్రనామము, లక్ష్మీ అష్టోత్తర పారాయణము, భక్తి గీతాలు, పూజ అనంతరము శ్రీ లక్ష్మీజయంతి గారి పాటలు, భజన కార్యక్రమాలు జరుగును. కావున మహిళలందరూ భారీ సంఖ్యలో ఈ పూజా కార్యక్రమములలో పాల్గొని, పసుపు కుంకుమలు, తాంబూలాలతో పాటు మహా ప్రసాదములను స్వీకరించాలని, మహిళలందరూ ఈ కార్యక్రమమునకు వచ్చి జయప్రదం చేయవలసినదిగా కోరుచున్నాము.

## మహిళాలందరూ ఆహ్వానితులే



**శ్రీమతి మంచికంటి మేఘమాల**
**అధ్యక్షురాలు**
**మహిళాశాఖ**

**శ్రీమతి గరుడపల్లి బాలమణి**
**కార్యదర్శి**
**మహిళాశాఖ**

Estd. 1928

# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

## The Bombay Andhra Mahasabha & Gymkhana

10/C, Lakhamsi Napoo Road, Dadar(E), Mumbai - 400 014. Phones : 24144377 / 24144388; Fax : 022-24119832

E-mail : mahasabha@gmail.com, Website: www.bamsg.org




**తేది 17-09-2015, గురువారం, ఉదయం 9.00 గంటలకు**

ఆంధ్రమహాసభ ధర్మకర్తలు, కార్యవర్గము మరియు మహిళా శాఖ ఆధ్వర్యంలో భాద్రపద చవతి గురువారం తేది 17.09.2015 ఉదయం 9.00 గంటలకు ప్రతి సంవత్సరము వలె ఈ సంవత్సరము కూడా **"వినాయక చవితి"** వేడుకలు జరుపబడును.

**ప్రతి రోజు ఉదయం / సాయంత్రము హారతి**




**తేది 23-09-2015, బుధవారం, పగలు 2.00 గంటలకు**

తామందరూ భారీ సంఖ్యలో ఈ కార్యక్రమములలో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరుచున్నాము.

| | |
|---|---|
| **సంగం ఎక్‌నాథ్** | **యాపురం వేంకటేశ్వర్** |
| అధ్యక్షులు | ప్రధాన కార్యదర్శి |

# శ్రీ వేంకటేశ్వర పూజా మందిర ట్రస్ట్ మరియు
# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

# Sri Venkateshwara Pooja Mandir Trust &
# The Bombay Andhra Mahasabha & Gymkhana




## "ఆహ్వాన పత్రిక"

స్వస్తిశ్రీ మన్మధ సంవత్సర బాద్రపద శుద్ధ షష్ఠి అనగా తేది 19.09.2015 శనివారం సా॥ 4.00 గంటలకు ఆంధ్రమహాసభ ప్రాంగణములో (దంపతులకు విడివిడిగా మండప ములతో) **శ్రీరమాసహిత సత్యనారాయణ వ్రతము** జరుగును. వ్రతమునకు కూర్చొను దంపతులు రూ॥ 501/-, సహస్ర నామర్చనకు రూ॥ 251/- కట్టి తమతమ గోత్రనామములు మహాసభ మేనేజరు గార్కి (24144377- 88) గాని, ఈ క్రింది ఏ పదాధికారుల వద్ద గాని నమోదు చేయించుకొన ప్రార్థన. వ్రతమునకు తదనంతర అన్న సమారాధనకు విరివిగా విరాళ ములిచ్చి కార్యక్రమం జయప్రదం కావించ మనవి.

## "INVITATION"

# SAMOOHIKA SATYANARAYANA VRATAM

**ON BHADRAPADHA SHUDDHA SHASTI, SATURDAY 19.09.2015, 4.00 PM TO 8.00 PM**

**FOLLOWED BY DINNER**

**WE CORDIALLY INVITE COUPLES WHO WISH TO PERFORM VRATAM WITH SEPARATE MANTAPAM (POOJA MATERIAL WILL BE SUPPLIED BY US) May Pay Rs. 501/- and Rs. 251/- for**


**Sahasra Naamarchana**

**and register their Names & Gothrams with Mahasabha Manager (24144377-88) or any of the Office bearers given below**

Yours Sincerely

| A.S.R. KRISHNA PRASAD | S.V. RAMA RAO | SANGAM EKNATH | YAPURAM VENKATESHWAR |
|---|---|---|---|
| CHAIRMAN (SVPMT) | SECRETARY (SVPMT) | PRESIDENT | GENERAL SECRETARY |
| 9323972678 | 9821175281 | 9769342260 | 9967464739 |

*With Best Compliments of Board of Trustees and Mahila Shakha*


Consulting Orthotist & Prosthetist
Dantala P. S. : 9821122034
Estd : 1988
DISSCO
Shree siddhi surgicals
PROSTHETIC & ORTHOTIC CENTRES
(SPECIALISTS IN DIABETIC FOOTWEAR)
Below Knee
Aftificial Limb
Cutches
Axilla / Elbow
Cervical Collar
for Neck Pain
Wheel Chair
& Walking Aids
Back Brace for
Vertebral Extension
Vericose Vein
Stockings
Below Elbow
Artificial Hand
Back Pain belt
For Lumbar Pain
Diabetic Shoes
& Sandles
Computerised
Foot Scanning &
Foot Scanners from USA
HEAD OFFICE :
2-9/A, Merwanji Building, Gr. Floor, Opp. K.E.M. Hospital
Gate No. 4, D.C. Road, Parel, Mumbai - 400 012
Tel.: 2412 1729 / 2410 1097 / Telefax : 2415 0097
BRANCH OFFICE :
22/201, Anand Bhuvan, Gr. Floor, T.H. Kataria Marg,
Shobha Hotel Lane, Near Hinduja Hospital Bus Stop,
Mahim (W), Mumbai - 400 016
Tel.: 2446 1090 / 2444 0379
20 Years in the Service of Disabled
Advt
Website : www.sssurgicals.com / E-mail : sales@sssurgicals.com

**జరగబోయే కార్యక్రమాలు**

**ఎన్నీల ముచ్చట్లు.**

**తేది: 27 సెప్టె. 2015, ఆదివారం**

**సా।। 6.30 గం।। లకు**



# ఎన్నీల ముచ్చట్లు

ప్రతి నెల పౌర్ణమినాడు ఆంధ్రమహాసభలో 'ఎన్నీల ముచ్చట్లు..' అనే సాహితీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం మీకు తెలిసిందే. అయితే వేగవంతమైన ముంబయి జనజీవితంలో అదే రోజు కార్యక్రమాలు నిర్వహించుకోవడం కాస్త ఇబ్బందైన విషయమనీ కూడా మీకు తెలుసు. నిజానికి పౌర్ణమి 28 సెప్టెంబర్ నాడు ఉన్నప్పటికీ, సభ్యుల, సాహిత్యాభిమానులక సౌకర్యం కోసం ఒకరోజు ముందే అంటే 27 సెప్టెంబర్, 2015 ఆదివారం నాడే ఈ ఎన్నీల ముచ్చట్లు కార్యక్రమాన్ని నిర్వహించాలనుకుంటున్నాం.

సహృదయంతో అర్థం చేసుకొని సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఏదో ఒక విశేషం తప్పకుండా ఉంటుంది. ఆ వివరాలు కార్యక్రమం కంటే ముందే మీకు తెలియచేస్తాం.

సాహితీ దర్పణం

## గుదిబండ

- అత్రిలి వెంకట అనంతరామ్
సెల్: 098211 06155

తూతూ మంత్రాలకి వంతగా
పీపీ మంటూ బాకా
ఊదేసింది తీతువు...

నానా కష్టాలకి నాందిగా
దమదమా చావు డప్పు
కొట్టించుకుంది మనువు...

ఆ.. ఈ.. రా'బంధుల' సమేతంగా
ఆహో.. ఓహోల మెప్పులో
చంకనాకిపోయింది బ్యాంకు బరువు...

పాపాలకతీతంగా
రెండు తనువుల్లోంచి
జారిపోయిందో బుల్లి పువ్వు...

క్యార్ క్యార్ మనే లోపే
డెకేర్ పాలయ్యింది
దాని బుల్లి నవ్వు...

చట్టుబండేనా చదువంటే?
రచ్చబండేనా మనువంటే?
గుదిబండేనా బంగారు కొండంటే...?!

❀❀❀

## గురువాక్యం

- ముండల గుర్నాథ్
సెల్: 098330 91303

గొప్పగొప్ప వారంట
గొప్ప గొప్ప పేర్లంట
పైన పటారమంట
లోన లొటారమంట
పడగొట్టడమే తప్ప
నిలబెట్టుడు తెలవదంట...!

రాజ్యాధికారంలో
తెలుగోడి వాటా ఎంత..?
చిన్న సైజు రాయంత..
పల్లకి మోయాలి తప్ప
పైకి చూడకూడదంట..
జైకొట్టడమే తప్ప
తొడగొట్టుడు రాదంట...!!

జయ జయ ధ్వానాల మధ్య
జయకేతనముండాలే
ముంబయిలో నిరంతరం
తెలుగు వెలుగు నిండాలే
తెలుగే రానోన్ని పట్టి
తొడపాశెం పెట్టాలె
జాతి గెలుపు పట్టనోన్ని
గోతిలేసి సంపాలె..!!

❀❀❀




## సమస్త తెలుగు ప్రజలందరికీ
# వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు



**ఆంధ్రమహాసభ జీవిత సభ్యులకు, నా శ్రేయోభిలాషులకు, స్నేహితులకు హృదయపూర్వక ధన్యవాదములు.**

తేది: 21.6.2015 నాడు జరిగిన ఆంధ్రమహాసభ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేసిన నాకు ఎంతో ఆత్మీయంగా ఓటు వేసి ఆదరించిన వారందరికీ నేను హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుకుంటున్నాను.

గెలుపు ఓటములు సహజంగా భావిస్తూ, నేటి నా ఓటమి మీ అందరి ఆదరాభిమానాలతో రేపటి విజయానికి నాంది పలుకు తుందని నమ్ముతూ, మీ ప్రేమానురాగాలు నాకు ఎప్పట్లాగే లభి స్తాయనీ ఆశిస్తూ..

మీ అందరికీ మరొక్కసారి మనసు విప్పి ధన్యవాదములు అర్పిస్తున్నాను..



భవదీయుడు,
వాసాల శ్రీహరి (వంశీ)

అధ్యక్షులు
పద్మశాలి సమాజ సుధారక మండలి, వర్లీ

# HORIZON GROUP

Builders & Developers





A-245, Balaji Bhavan,
Plot No. 42A,
Sector-11,
CBD Belapur,
Navi Mumbai - 400 614

Tel.: 022-27560442
E-mail: reddymk@gmail.com
www.horizonlivingspaces.com

Advt.


S.V.EDU CENTER
S. V. CLASSES
Admissions Opens for
S.V. Educare
XI + XII SCIENCE
MHT+CET
XI & XII
COMMERCE
X(S.S.C.)
2016 - 12017

Advt